# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 10 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 253 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## నిజ్జర్ హత్య కేసులో నలుగురికి ఊరట

బెయిల్ మంజూరు చేసిన కోర్టు

న్యూఢిల్లీ,జనవరి 9(ప్రజాజ్యోతి): ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటనలో అరెస్టయిన నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. ఈ హత్యా ఘటన తరవాత భారత్, కెనడా ల మధ్య దౌత్య విభేదాలు మిగతా 2లో..

## విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా

హైదరాబాద్,జనవరి 9 (ప్రజాజ్యోతి): విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా నియమితులయ్యారు. 2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణా.. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా భాద్యతలు నిర్వహిస్తున్నారు. అయితే మిగతా 2లో..

# నిధుల మళ్లింపుపై ప్రశ్నలు

హైదరాబాద్,జనవరి9(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా.. దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగింసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేం దుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు మిగతా 2లో..

## ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరు

## ఫార్ముల కేసులో విచారణ

ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు

నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా

విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు

రేవంత్ ప్రశ్నలనే ఎసిబి అడిగిందన్న కేటీఆర్



## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో

15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా

న్యూఢిల్లీ,జనవరి9(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. మిగతా 2లో..



## తిరుపతి ఘటనపై చంద్రబాబు సీరియస్

- అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం
- కొత్త ప్రదేశం ఎంపిక చేస్తే జాగ్రత్తలు తీసుకోరా
- అంబులెన్స్ ఆలస్యంపైనా అధికారులపై అసహనం
- బాధ్యతలు తీసుకున్నప్పుడు సక్రమంగా నెరవేర్చరా
- బైరాగిగడ్డ ఘటనా స్థలిని పరిశీలించిన చంద్రబాబు
- అధికారుల అలసత్వంపై తీవ్ర ఆగ్రహం



తిరుపతి,జనవరి 9(ప్రజాజ్యోతి): తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికారులపైనా సీఎం సీరియస్ అయ్యారు. మిగతా 2లో..

# భూ భారతికి ఆమోదముద్ర



## అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

బిల్లుకు ఆమోదముద్ర వేసిన గవర్నర్

సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



హైదరాబాద్,జనవరి9(ప్రజాజ్యోతి): 'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా

## ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో ఆ ప్రక్రియ మళ్లీ వాయిదా

న్యూఢిల్లీ,జనవరి 9 (ప్రజాజ్యోతి): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను జనవరి 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.



## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

ముగ్గురు నక్సల్స్ హతం

ఛత్తీస్‌గఢ్, జనవరి 9 (ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో మిగతా 12లో..

## ఈనెలలోగా పౌర స్మృతి బిల్లును పాస్ చేస్తాం

సీఎం పుష్కర్ సింగ్ ధామి

బరేలీ, జనవరి 9 (ప్రజాజ్యోతి): ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ నెల నుంచే ఉమ్మడి పౌర స్మృతి అమలు కానున్నది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. యూపీలోని బరేలీలో జరినగి ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 29వ ఉత్తరయాని మేళాను సీఎం ధామి ప్రారంభించారు. 2024, ఫిబ్రవరి ఏడవ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రం మిగతా 12లో..

## మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

కోకాపేటలోని ఆయన గృహం వద్ద భారీగా మోహరించిన పోలీసులు

హైదరాబాద్, జనవరి 9 (ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఉదయంమే మిగతా 2లో..



## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

భువనేశ్వర్,జనవరి 9 (ప్రజాజ్యోతి): విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ



ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

## జిహెచ్ఎంసి వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

బకాయిల చెల్లింపు కోసం డిమాండ్

పెట్రోల్ పోసుకుని కొందురు ఆత్మహత్యాయత్నం

కంట్రాక్టర్లతో చర్చించిన కమిషనర్ ఇలంబర్తి

హైదరాబాద్,జనవరి9(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన బకాయలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ మిగతా 12లో..

# సంపాదకీయం

## టిటిడి నిర్లక్ష్యానికి పరాకాష్ట !

తిరుపతిలో దారుణం జరిగింది. వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్ల కోసం వచ్చిన ఆరుగురు భక్తులను టిటిడి నిర్లక్ష్యం ఏకంగా వైకుంఠం చేర్చారు. వేలకోట్ల ఆదాయం..వందల్లో ఉద్యోగులు..వేలమంది పోలీసులు.. ఇంతమంది ఉన్నా కనీసం టోకెన్లు సక్రమంగా అందించడం కూడా రాని దౌర్భాగ్యం కనిపించింది. మొన్నటికి మొన్న పుష్ప సినిమా సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో ఓ మహిళ మృత చెందింది. ఆమె కుమారుడు చావుబతుకుల్లో ఆస్పత్రి బెడ్‌పై పోరాడుతున్నాడు. గతంలో ఆలయాల్లో కూడా తొక్కిసలాట ఘటలను చూశాం. ఇవన్నీ గుణపాఠాలు. ఇలాంటివి చూసినప్పుడు ఎలా ఉండకూడదో నేర్చుకోవాలి. తిరుమల లాంటి ప్రదేశాల్లో మరీ అవసరం. కానీ అలా జరగడం లేదు. సాధారణ రోజుల్లో తొక్కిసలాటలే..పర్వదినాల్లో కూడా అలాగే జరిగితే ఎలా అన్నది ఆలోచన చేయాలి. అయితే వైకుంఠ ద్వార దర్శనం కోసం ముందే టిక్కెట్లు అమ్మడం లేదా, టోకెటన్లు ఇవ్వడం అన్న దౌర్భాగ్యం ఏమిటో అర్థం కాదు. ఇంతగా ప్రచారం చేసి భక్తులను రప్పించి, సరిగా ఏర్పాట్లు చేయకుండా తొక్కిసలాటకు కారణమైన టిటిడి అధికారుల నిర్లక్ష్యం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. పోలీసుల ప్రేక్షక పాత్ర ఇక్కడ స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు కూడా అదే కనిపించింది. టిటిడి ఛైర్మన్, ఇవో, అదనపు ఇవో ఇలా అనేకమంది నెలరోజుల ముందునుంచే అనేక రకాలుగా సమీక్షలు చేశారు. అట్టహాసం ప్రకటించారు. కానీ జరగాల్సిన నష్టం జరిగింది. వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం దారుణమైన ఘటనగానే భావించాలి. టోకెన్ల జారీకి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లు ఏర్పాటు చేయగా... బైరాగిపట్టెడ వద్ద ఈ దారుణం జరిగింది. దైవదర్శనం కోసం వచ్చే భక్తులు రెండు రోజులముందే టోకెన్లు పొందాలని నిబంధన పెట్టడమే దారుణం. అలా కాకుండా తిరుమలలో క్యూలైన్లలో వచ్చిన వారికే దర్శనం కల్పించివుంటే ఈ దారుణం జరిగివుండేది కాదు. తిరుపతిలో టోకెటనలు పొందాలనడమే దారుణం. క్యూలైన్లో ఉన్న భక్తులను ఒక్కసారిగి విడిచిపెట్టడంతో తోపులాట జరిగిందని, ఒకరినొకరు తోసుకుంటూ పోవడంతో ఈ ఘటన జరిగిందని అక్కడ ఉన్నవారు చెబుతున్నారు. సరిగా భద్రత లేదని 3, 4గురు పోలీసులు ఉన్నారని.. తొక్కిసలాట జరిగినప్పుడు 20 మంది వరకు వచ్చారని తెలిపారు. నాలుగు లైన్లలో ఉన్నవారిని ఒక్కసారి వదలడంతో ఈ సమస్య వచ్చిందని అంటున్నారు. ప్రతి ఏడాది తాము వైకుంఠ ఏకాదశికి తిరుమల వస్తామని, ఇలా జరగడం ఇది మొదటిసారని భక్తులు తెలిపారు. నిజానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసినా, లేకుంటే దర్శనం కోసం నేరుగా వచ్చిన వారికి మాత్రమే టోకెన్లు జారీ చేసినా ఈ దుర్ఘటన జరిగివుండేది కాదు. కానీ అలా కాకుండ రెండ్రోజుల ముందే భక్తులు వచ్చేలా చేసి, క్యూలైన్ల వద్ద పడిగాపులు కాచేలా చేయడం ఎంతవరకు సమంజసమో టిటిడి పెద్దలు చెప్పాలి. శ్రీవారిమీద భక్తితో వేలకోట్లు టిటిడికి భక్తులు చెల్లిస్తున్నా విఐపిల సేవలు తరిస్తున్నారు. వారికే దర్శనం విషయంలో పెద్దపీట వేస్తున్నారు. కొండపైనే ఏర్పాట్లు చేసి, టోకెన్లు ఇచ్చి ఉంటే ఈ తొక్కిసలాట జరిగేదికాదు. తిరుపతిలో టిక్కెట్లు ఇవ్వడంతో భక్తుల సంఖ్య పెరిగిందని దానికి తగ్గట్టుగా పోలీసు భద్రత లేదని అరథం అవుతోంది. భక్తులను క్యూలో ఒక్కసారిగి విడిచిపెట్టకూడదని.. ఒక్కొక్క క్యూలైన్ విడిచిపెడితే తొక్కిసలాట జరిగేది కాదని కూటా అంటున్నారు. ఒకటో కంపార్టుమెంట్ నుంచి వదిలితే బాగుండేదని, అలా కాకుండా 4, 5 క్యూలైన్లు విడిచిపెట్టారని దీంతో అంతా ఒకేసారి రావడంతో తోపులాట జరిగిందని భక్తులు తెలిపారు. ఒక్కసారిగా గేట్ తీసినప్పుడు భక్తులంతా తోసుకుని వచ్చారని.. తెలిపారు. పురుషులు కూడా మహిళలు, పిల్లలు ఉన్నారని చూసుకోవడం లేదని తోసుకుంటూ వచ్చారని అర్థం అవుతోంది. నిజానికి శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల విషయంలో ఆదినుంచీ టిటిడిది నిర్లక్ష్యమే. వేలమంది వస్తుంటే అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయకుండా..విఐపిలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉంటున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్నాయి. దీని కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసిందని చెబుతోంది. తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి టోకెన్లను జారీ చేయాలని టీటీడీ యంత్రాంగం తొలుత నిర్ణయించింది. అయితే... బుధవారం మధ్యాహ్నం నుంచే కేంద్రాల వద్దకు భారీగా భక్తులు తరలి రావడం మొదలైంది. రాత్రి 8 గంటలకు ఒత్తిడి మరింత పెరిగింది. క్యూలైన్లలోకి రాత్రి 9 గంటల నుంచి భక్తులను పంపించడం మొదలుపెట్టారు. దీంతో కేంద్రాల వెలుపల నిరీక్షిస్తున్న భక్తులు క్యూలైన్లలో ప్రవేశించడానికి ప్రయత్నించే క్రమంలో తొక్కిసలాటలు జరిగాయి. మరీ ముఖ్యంగా... బైరాగిపట్టెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాల వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డరు. వారిని రుయా ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఇక్కడ భక్తులను అదుపు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు కానీ, తగిన పోలీసు సిబ్బంది కానీ లేదని అర్థం అవుతోం. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులొస్తారని తెలిసీ.. అందుకు తగ్గట్లు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని స్పష్టంగా తెలుస్తోంది. విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత లేకుండా టిటిడి అధికారులు వ్యవహరించారు. ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇకపోతే సాధారణ రోజుల్లో కూడా తిరుమలలో కంపార్టుమెంట్లలో కూచోబెట్టడం, ఒక్కసారిగా వదలడం, తోపులాట జరిగేలా చేస్తున్నారు. తిన్నగా భక్తులు స్వామిని దర్శించుకునే పరిస్థితి లేదు. తిరుమల విధానాల్లో సంస్కరణలు రావాలి. నేరుగా వచ్చే భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు ఉండాలి. ఆన్‌లైన్‌తో పాటు, ఆఫ్‌లైన్ విధానం బలపడాలి. శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులను కూడా క్యూలో తోసేస్తున్నారు. వారు టిక్కట్లు పొందాక సరైన వసతి కల్పించడం లేదు. వసతి కోసంమరోచోటికి పరుగెత్తాలి. అక్కడ రాజముద్ర వేసుకున్నాక మరోచోటికి పరుగెత్తాలి. ఇలాంటి గందరగోళం లేకుండా సింగిల్ విండో విధానంలో దర్శనం, వసతి టిక్కెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అలాగే తాజా దుర్ఘటన నేపథ్యంలో తిరుమలలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి.

## మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

మొదటిపేజీ తరువాయి..

కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాలయంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలన్న ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించలేదు. గురువారం జరిగే విచారణ తీరును బట్టి అవసరమైతే పిటిషనర్ మళ్లీ కోర్టుకు రావచ్చని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 6న ఏసీబీ దర్యాప్తుకు న్యాయవాదిని వెంటబెట్టుకుని వెళ్తే పోలీసులు అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు అత్యవసర విచారణ జరిపింది.



# భూ భారతికి ఆమోదముద్ర

మొదటిపేజీ తరువాయి..

మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్–2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్‌ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.



# నిధుల మళ్లింపుపై ప్రశ్నలు



మొదటిపేజీ తరువాయి..

పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరిగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్‌ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్–న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు. ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడంలేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు.. కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లాడితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్‌ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

# తిరుపతి ఘటనపై చంద్రబాబు సీరియస్

మొదటిపేజీ తరువాయి..

ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొత్త ప్రదేశంలో పంపిణీకి సిద్ధమైనప్పుడు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలువురు అధికారులు సీఎంకి సమాధానం చెప్పారు. డిఎస్పీ వల్లే ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. భక్తులు మొదట ప్రశాంతంగానే ఉన్నారని.. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా డిఎస్పీ గేటు తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు సమధానమిచ్చారు. అనంతరం సీఎం బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లారు. వాళ్ళు ఎవరో పెట్టారని మీరు కూడా అదే ఫార్ములాను పాటించడమేంటని సీఎం ఫైర్ అయ్యారు. 'ఘటన జరకముందు చేస్తే అడ్మినిస్ట్రేషన్ జరిగాక చేస్తే గుడ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా అవుతుంది? టెక్నాలజీని వాడుకుని టికెట్లు ఇవ్వడం తెలియదా? జేఈవోగా మీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా? భక్తుల రద్దీనీ దృష్టిలో పెట్టుకుని టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదు వస్తే మీరేం చేశారు? ఘటన తరువాత మీరు చేసింది ఏంటి? కనీసం వాట్సాప్ గ్రూప్ ద్వారా మీ సిబ్బంది అదేశాలు ఇవ్వలేరా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి తిరుపతి వచ్చారు. నగరంలోని బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరఫున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. 'భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు? ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్‌ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు. బైరాగిపట్టెడలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. కలెక్టర్, ఎస్పీపై, అలాగే టీటీడీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని అడిగారు. ఇది క్షమించాల్సిన తప్పు కాదన్నారు. టికెట్లు పంపిణీ కేంద్రంలో తొక్కిసలాటల నియంత్రణకు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇంతమంది అధికార యంత్రాంగం ఉండి టికెట్ల పంపిణీ ఎందుకు సవ్యంగా చేయలేకపోయారు?.. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఎన్ని టికెట్లు జారీ చేశారు... ఘటనా స్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందంటూ వరుసగా సీఎం ప్రశ్నలు సంధించారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని.. పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోవాలని హెచ్చరించారు. బాధ్యత తీసుకున్నవారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పరిమితికి మించి భక్తులను లోపలికి ఎందుకు పంపించారని అడిగారు. భక్తులను బయటకు వదిలేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి కదా అంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఈ కేంద్రం వద్ద ఎందుకు ఫెయిల్యూర్ అయ్యారు. భక్తులను ఉంచేందుకు కొత్త ప్లేస్ ఎంపిక చేసుకున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా. ఇక్కడ నియమించిన పోలీస్ ఆఫీసర్‌కు జాగ్రత్తలు చెప్పారా. ఆ గేటు తీస్తే తొక్కిసలాట జరుగుతుందని ఎందుకు ఊహించలేదు' అంటూ కలెక్టర్‌పై చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వెంట మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.



## విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా

మొదటిపేజీ తరువాయి..

విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. దీంతో ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమించడంతో శ్రీధర్‌ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది. కాగా, ఎన్. శ్రీధర్‌కు



గనుల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్‌కు చెందిన కే. సురేంద్ర మోహన్‌ను రవాణా శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. యోగితా రాణా.. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. 2002లో సివిల్ సర్వీసెస్‌లో మూడో ప్రయత్నంలో ఐఆర్‌టీఎస్‌కు ఎంపికయ్యారు. 2003లో సివిల్స్‌లో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడంతో విశాఖ జిల్లాలో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా, రంపచోడవరం ఐటీడీఏ పీఓగా పనిచేశారు. ఆ తర్వాత యూఎన్‌డీపీలో మూడున్నరేండ్లు బాధ్యతలు నిర్వహించారు. 2017లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ 'ఈ–నామ్' అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

## నిజ్జర్ హత్య కేసులో నలుగురికి ఊరట

మొదటిపేజీ తరువాయి..

నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన టొరంటో పోలీసులు.. గతేడాది నలుగురు భారతీయులను నిందితులుగా పేర్కొంటూ అరెస్టు చేశారు. తాజాగా వారికి బెయిల్ మంజూరైంది.నిజ్జర్ కేసు లో ఫస్ట్ డిగ్రీ అభియోగాలపై కరణ్ బ్రార్, కమల్ ప్రీత్ సింగ్, కరణ్ ప్రీత్ సింగ్, అమర్‌దీప్ సింగ్‌ను గతేడాది మే నెలలో కెనడా పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌కు చెందిన వీరిలో ముగ్గురు ఎడ్మంటర్ ప్రాంతంలో నివసిస్తుండగా.. అమర్‌దీప్ బ్రాంప్టన్ వాసి. గత కొన్ని నెలలుగా జైల్లో ఉన్న వీరికి కెనడాలోని దిగువ కోర్టు తాజాగా బెయిల్ మంజూరుచేసింది. అనంతరం ఈ కేసు విచారణను బ్రిటీష్ కొలంబియా సుప్రీంకోర్టుకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ఫిబ్రవరి 11న తదుపరి విచారణ జరగనుంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023 జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. వాటిని సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు స్పష్టంగా చెప్పింది. అయినప్పటికీ కెనడా మాత్రం ఆరోపణలు చేయడం మానలేదు. ఈక్రమంలోనే నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలన్న నిర్ణయం తీసుకుంది. దీంతో ఒట్టావా కూడా మన దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేసింది.

## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే ఈరోజు కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.



## మహిళలు షేక్ ఫాతిమా ను ఆదర్శంగా తీసుకోవాలి

### జేత్వాన్ బుద్ధ విహార్ వాంకిడి

వాంకిడి, జనవరి 09( ప్రజా జ్యోతి)

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావు పూలే, ఆయన సతీమణి సావిత్రి బాయి పూలే లతో కలసి విద్యకు దూరంగా ఉంచబడిన బడుగు, బలహీన వర్గాలలో, ప్రధానంగా బాలికల చదువు కోసం ఫాతిమా షేక్ అవిశ్రాంతంగా కృషి చేశారనీ ఇలాంటి గొప్ప వారిని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలనీ భారతీయ బౌద్ధ



మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు.గురువారం వాంకిడి మండల కేంద్రంలోనీ జేత్వాన్ నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడారు.సావిత్రిబాయి చేసే కార్యక్రమంలో ఎదురైన అన్ని కష్టనష్టాలను ఎదుర్కొంటూ ఇల్లు ఇల్లు తిరిగి నిరుపేద బాలికలను పాఠశాలలకు రప్పించడానికి శ్రమించారని అన్నారు. ఫాతిమా షేక్ ఆయన సోదరులు ఉస్మాన్ కలసి మహాత్మా పూలే దంపతులకు ఆశ్రయం కల్పించారు, తమ ఇంటిని పాఠశాలగా మార్చి పూలే దంపతుల ప్రాథమిక ప్రయత్నాలకు అండదండలు అందించారనీ పేర్గొన్నారు.ఈ కార్యక్రమంలో సమాజ అధ్యక్షులు మహాత్మా రాజేంద్ర ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్, దుర్గం శ్యామ్ రావు,(దొండుజి),సిద్దార్థ యువజన సంఘం అధ్యక్షులు మహేష్ కొయ్యాల,అంబేద్కర్ సంఘం నాయకులు ఉప్రే బల్వంత,దుర్గం లాహు శ్యామ్ రావు, కొబ్రగడే నారాయణ, ఉప్రే వివేక్,పెర్గు తు కుడు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వినోద్ పై మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు అవాస్తవం. యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్

బెల్లంపల్లి,జనవరి 09(ప్రజాజ్యోతి)



కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో బెల్లంపల్లి పట్టణంలోని కార్మిక వాడల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి కార్మిక కుటుంబాలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని బుధవారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్ అన్నారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. కార్మికుల క్వార్టర్లకు గతంలో సింగరేణి యాజమాన్యం విద్యుత్ సరఫరా నిలిపివేస్తే ఎమ్మెల్యే వినోద్ సంస్థ సి అండ్ ఎండి తో మాట్లాడి విద్యుత్ ను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు.రెండు రోజుల కిందట సింగరేణి అధికారులు బెల్లంపల్లి పట్టణంలోని కార్మికుల క్వార్టర్లకు విద్యుత్ కనెక్షన్లను తొలగిస్తే కూడా సి అండ్ ఎం డి, మందమర్రి జిఎం లతో మాట్లాడి మార్చి 31 వరకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని సూచించినట్లు తెలిపారు. ఇందుకు సింగరేణి జిఎంతోపాటు విద్యుత్తు అధికారులు అంగీకరించారని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ పై మరియు ప్రజానేత అయిన గడ్డం వినోద్ గారిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని దుర్గం చిన్నయ్యని హెచ్చరించారు.

## పాలక మండలి సభ్యులకు సన్మానం

జన్నారం జనవరి 9( ప్రజా జ్యోతి న్యూస్):

జన్నారం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులను అంబేద్కర్ సంఘ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గురువారం ఉదయం జన్నారం పట్టణంలోని



పోన్కల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఛైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ ఛైర్మన్ ఫసివుల్లా, డైరెక్టర్లను శాలువా కప్పి సన్మానించారు. అంబేద్కర్ అధ్యక్షులు భరత్ కుమార్ మాట్లాడుతూ రైతులకు మంచి సేవలు అందించాలన్నారు.

## పీజీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించండి

### ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

బెల్లంపల్లి, జనవరి 09(ప్రజాజ్యోతి)



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో పీజీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ చదువుతున్న ఎంకాం, ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు ఈనెల 18వ తేదీ లోపు మొదటి సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. పరీక్ష ఫీజు తో పాటు యూనివర్సిటీ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్, స్టూడెంట్ రికగ్నైజేషన్, స్టూడెంట్ వెల్ఫేర్ ఫండ్ , ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ ఫీజు కళాశాలలో ఆన్లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. మరిన్ని వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పిజి కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పిజి కోఆర్డినేటర్ మహమ్మద్ రఫీ సూచించారు. వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లు 9959269975, 7013530814 లలో సంప్రదించాలని కోరారు.

## కౌట పానాది గుండా రోడ్డు కోసం రైతులు మండల్ తాసిల్దార్ కు వినతి పత్రం

బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి 9 జనవరి

బజార్ హత్నూర్ మండల కేంద్రం నుంచి కౌట పానాది గుండా వ్యవసాయం చేసే రైతుల సౌకర్యం కోసం, అట్లే అక్కడ గల పురాతన దేవాలయం ఎకోనారాయణ, ముస్లిం ల దర్గా వరకు రోడ్డు సౌకర్యం కోసం స్థానిక రెవిన్యూ అధికారులకు రైతులు గురువారం రోజు వినతిపత్రం ఇచ్చారు. ఈ పానాది రెవిన్యూ రికార్డ్ల ప్రకారం రెండు గొలుసుల పెట్టు ఉండేదని రైతులు తెలిపారు. ప్రస్తుతం అక్కడక్కడ కొంతమంది వ్యవసాయం చేయు వారు వారి చేను దగ్గర ఆక్రమణ చేశారని రెవిన్యూ నక్షా ప్రకారం కొలతలు చేసి రోడ్డు ఆటంకం కలుగకుండా సహాయం చేయాలని రైతులు కోరారు. ఈ వినతిపత్రం డిప్యూటీ తహసీల్దార్ హీరాలాల్, సూపరింటెండె%శీ%ట్ సాగర్ రెడ్డి లకు పలువురు రైతులు, సాయన్న, జగదీష్, దుబ్బుల శ్రీనివాస్, రమణ, గజేందర్, సుధాకర్, విట్టల్, సందీప్, ఉత్తంలు వినతిపత్రం ఇచ్చారు.



# అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

### దాతల కోరికపై అమ్మబడి ఆధ్వర్యంలో అన్నదానం

బెల్లంపల్లి, జనవరి 09(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం గురువారం రోజున అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే









ఎందరో...ఆకలి తీరుస్తూ కల్వల రాం నారాయణ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఉదయం 8-00 గంటలకు అల్పాహారం మరియు మధ్యాహ్నం 1-00 గంటలకు అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అల్పాహారం మరియు అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 307వ వారల సందర్భంగా అల్పాహారం అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు కొడుకు - కోడలు: కల్వల శ్రీనివాస్ - యశస్విని మనవరాళ్లు: షణ్ముఖి, వాగ్మయి కూతురు - అల్లుడు: మిడిదొడ్డి సంధ్యారాణి - సురేష్ మనువడు - మనవరాలు: జయంత్ సాయి, కర్ణిక, కల్వల రాజారాం - పద్మ, దీప్తి. అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,నారాయణ, యం డి రెహన,యం డి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, కెశబొయిన శ్రీనివాస్,కామేర శివ పాల్గొన్నారు.

# అక్షర ఆయుధం... ప్రజా జ్యోతి

-అవినీతి అక్రమాలపై ఎక్కుపెట్టిన తూటా
-సమస్యలపై సమరజ్యోతి
-అజ్ఞానాలను తొలగింపులో జ్ఞాన జ్యోతి ప్రజా జ్యోతి
-బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు

బోథ్, జనవరి 9 (ప్రజా జ్యోతి):

బోథ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్



ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్ కుమార్ తో కలిసి గురువారం ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజాగళం కలంగా పోరాడుతూ ఎన్నో కథనాలను రాస్తూ ప్రజాక్షేత్రంలో జ్యోతిగా వెలుగుతున్న పత్రిక ప్రజా జ్యోతి అని పేర్కొన్నారు. అలాగే అవినీతి అక్రమాలపై ఎక్కుపెట్టిన తూటాలాంటి అక్షర జ్యోతి ప్రజా జ్యోతి అని తెలిపారు. ముఖ్యంగా అజ్ఞానాలను తొలగించుటలో జ్ఞాన జ్యోతిగా ప్రజా జ్యోతి వెలగాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలోని ఎస్ఐ మాట్లాడుతూ అక్షర ఆయుధం ప్రజా జ్యోతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక, శారీరక దృఢత్వాన్ని క్రీడల వల్ల సాధించవచ్చు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్.. ఆటల లో క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి పాల్గొనాలి
జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్
అనునిత్యం విధులలో ఉండే పోలీసులకు జిల్లా పోలీసు వా ర్షిక క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తా యి
అట్టహాసంగా వార్షిక జిల్లా పోలీసు క్రీడలు ప్రారంభం
మూడు రోజులపాటు కొనసా గనన్న పోలీసు వార్షిక క్రీడా పో టీలు
వాలీబాల్, క్రికెట్ క్రీడలను ఆడి క్రీడాకారులను ఉత్సాహపరి చి న జిల్లా కలెక్టర్, ఎస్పీ

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 9, (ప్రజా జ్యోతి)

మానసిక శారీరక దృఢత్వాన్ని క్రీడల వల్ల సాధించవచ్చని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చే శారు.అనునిత్యం పోలీసు వి ధులలో నిరంతరం పనిలో ని మగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహిస్తున్నా రు. ఇందులో భాగంగా





గురు వారం ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జి ల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్, లు పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించా రు. మొదటగా క్రీడలను ప్రా రంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రా జర్షిషా తెలిపారు. తదుపరి ప రేడ్ మైదానం లో రిజర్వ్ ఇ న్స్పెక్టర్ వెంకటి ఆధ్వర్యంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు బృందాలుగా ఉ న్నటు వంటి డిఏఆర్ ఈగల్స్, క్యూ ఆర్టీ విక్టర్స్, ఆదిలాబాద్ స్ట్రై కర్స్, ఉట్నూర్ చాలెంజర్స్, హె చ్ జి హంటర్స్ లుగా ఉం టూ చక్కటి పరేడ్ ను నిర్వ హించి ముఖ్య అతిథులకు గౌరవ వం ద నాన్ని అందజేశారు. తదుప రి స్పోర్ట్స్ జెండాను అధికారు ల సమక్షంలో ఆవిష్కరించా రు. స్పోర్ట్స్ ప్రారంభమై నట్లు తె లి య ం జే స్తు న్న శాంతి,కపోతా లను, బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభిం చారు.



అదే విధంగా క్రీడాజ్యోతిని క్రీడాకా రులైన వారు పరేడ్ మై దానం చుట్టూ తిరిగి ముఖ్య అతిథు లకు అందజేయగా వారు క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మొదటగా క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినంద నలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడల ను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశా రు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతి భ కనబడు తుందని అన్నారు. క్రీడలలో గె లుపోటములు సహజమని, ప్ర తి ఒక్కరు క్రీడా స్ఫూర్తి తో పో టీలలో పాల్గొనవలసిందిగా తెలిపారు. ప్రతిరోజు నిర్వహిం చే పోలీసు విధులు అయిన బందోబస్తులు, క్రైమ్ డి టెక్ష న్లు, ఉ ద్యోగం, లాంటి విధుల కు ఆట విడుపుగా ఇలాంటి పోలీసు క్రీడా పోటీలు నిర్వహి స్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొంద వలసిందిగా తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొన డం వల్ల ఉద్యోగుల మధ్య స ఖ్యత పెరిగి, విధులలో కలిసి మెలిసి పనిచేస్తూ ఉండడం జ రుగుతుందని తెలిపారు.ఇ లాంటి పోటీల్లో పాల్గొని సిబ్బం ది తమ తీయటి గుర్తులను వ చ్చే సంవత్సరం వరకు గుర్తు చేసుకోవచ్చు అని తెలిపారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ పోలీసులు అనునిత్యం వివిధ రకాలైనటువంటి విధుల లో నిమగ్నమై ఉంటారని వా టిని మరచిపోతూ ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆనందోత్సవాల మధ్య ఈ వార్షిక క్రీడల పోటీల లో ప్రతి ఒక్కరూ పాల్గొన వల సిందిగా తెలిపారు. పోలీసుల ప్రతి రోజు శాంతిభద్రతల పరిర క్షణలో, నేరాలు నియంత్రణ, పరిశోధన, బందో బస్తులు ఇ లాంటి విధులలో నిమగ్నమై ఉంటారని, వారందరూ ఇలాం టి క్రీడలలో పాల్గొనడం వల్ల మంచి క్రీడా స్ఫూర్తి పెరగడం జరుగుతుందని తెలిపారు. త దుపరి వాలీబాల్ క్రికెట్ క్రీడల ను జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆడి క్రీ డాకారులను ప్రోత్సహించి ఉ త్సాహపరిచారు. ముఖ్యంగా ఈ క్రీడలు మూడు రోజుల పా టు నిర్వహించనున్నట్లు అందు లో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్,క్యారం చెస్ లాంటి వివిధ అంశాలలో ఈ క్రీడలను నిర్వహించనున్న ట్లు తెలిపారు.

### జిల్లా పోలీసు సిబ్బంది అందరికీ ఉచితంగా టీబీ పరీక్షలు

అనునిత్యం పోలీసు విధులలో నిమగ్నమై ఉండే జిల్లా పోలీసు సిబ్బందికి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఉండాలని జిల్లా కలెక్ట ర్, జిల్లా ఎస్పీ కలిసి టీబీ పరీక్ష లను ప్రారంభించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ పరీక్షలలో పాల్గొ ని తమ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని సూచించా రు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, ఉ ట్నూర్ ఎఎస్పీ కాజల్, డీఎస్పీ లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీ వన్ రెడ్డి, హసిబిల్లా, రిజర్వ్ ఇ న్స్పెక్టర్లు, ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలమడుగు విద్యార్థికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ !

జన్నారం జనవరి 9( ప్రజా జ్యోతి న్యూస్)

జన్నారం పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన బయోసైన్స్ టాలెంట్ టెస్టులో జన్నారం మండలంలోని కలమడుగు జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన మంతెన అంజన్ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని



సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య మాట్లాడుతూ కష్టపడి చదివితే మంచి ఫలితాలు ఉంటాయని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో దత్తత తీసుకున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మంచి ఫలితాలను సాధించాలని, జన్నారం మండలంలోని పాఠశాలలు పోటీ తత్వంతో పని చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చిన అంజన్ ను అభినందించారు. అలాగే పాఠశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిన అంజన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం పాఠశాలలో విద్యార్థి మంతెన అంజన్, గైడ్ టీచర్ మూలకాల తిరుపతి నీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన జి.యం జి.దేవేందర్..

మందమర్రి , జనవరి 09 ( ప్రజాజ్యోతి ) :

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ జిఎం కార్యాలయం వేదికగా గురువారం సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం జి.దేవేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థకు సంబంధించిన క్యాలెండర్ లను ఏరియలోని వివిధ గనులు, విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు అందజేస్తామని అన్నారు. సింగరేణి సంస్థలోని వివిధ గనులలో



వినియోగిస్తున్న సాంకేతికత, అత్యాధునిక యంత్రాలు, సంస్థ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమం మొదలగు ఆకర్షణీయమైన చిత్రాలతో క్యాలెండర్ రూపొందించడం జరిగిందని అన్నారు. కార్మికులకు, ఉద్యోగులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ, దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, యూనియన్ నాయకులు, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డి.వై పి.ఎం ఎం.డి ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకం ఎస్ ఐ కమలాకర్

ప్రజాజ్యోతి సిర్పూర్ టి జనవరి 10

ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలు పాత్రికేయులు నిర్వహిస్తున్న పాత్ర అభినందనీయమని సిర్పూర్ టి అని ఎస్సై కమలాకర్ అన్నారు. ప్రజాజ్యోతి సిర్పూర్ (టీ) రిపోర్టర్ చంద్రగిరి తులసీదాస్ ఆధ్వర్యంలో శనివారం రోజున





మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై కమలాకర్ చేతుల మీదుగా ప్రజాజ్యోతి దినపత్రిక 2025 ఆంగ్ల నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రిక విలేకర్లు వారధిగా పనిచేస్తున్నారని కొనియాడారు మండలంలో నెలకొన్న సమస్యల్ని ముఖ్య సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ చైతన్యవంతం చేయడంలో ప్రజాజ్యోతి దినపత్రిక ముందు ఉందని, ప్రజా జ్యోతి దిన పత్రిక ప్రజలకు ఉపయోగ పడే సమస్యల్ని వెలికితీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కృషి చేస్తున్నారు అన్నారు.

## దివ్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

### బిక్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని చైర్మన్ అన్నారు

నార్నూర్ జనవరి 09(ప్రజా జ్యోతి )

నార్నూర్ మండల కేంద్రంలోని సుంగాపూర్ గ్రామాల్లో దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ధారావత్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.బి విజేతకు రూ.21,001 రూపాయల నగదు బహుమతి, రన్నర్ కు రూ. 11,001వేల రూపాయలు నగదు బహుమతి అందిస్తున్నట్లు తెలిపారు.



## మంత్రి జూపల్లికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

నాగర్ కర్నూల్ జనవరి 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నాగర్ కర్నూలు జిల్లాలోని అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైల ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్ర బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుండి 22



వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసరావు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మర్యాదపూర్వక కలిసి బ్రహ్మోత్సవాలకు రావాలని మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఉమామహేశ్వర క్షేత్ర అభివృద్ధికి అన్ని విధాల సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ వెంట మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఉమామహేశ్వర చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారుు

## ఓటింగ్ యంత్రాలు భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

నాగర్ కర్నూలు, జనవరి 09 ప్రజా జ్యోతి

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని



కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో గల ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోడౌనుకు వేసిన సీల్ లను పరిశీలించి సిసిటీవీ ద్వారా అక్కడ భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు,వివి ప్యాడ్లు మరియు ఇతర ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు.కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ రవికుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల పరిధినిధులు, మొహమ్మద్ హుస్సేన్, బాలకృష్ణ, రాధాకృష్ణ,తదితరులు ఉన్నారు.

## కొండారెడ్డిపల్లి అభివృద్ధి కోసం సమన్వయ చర్యలు చేపట్టండి

### -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్, జనవరి 09 ప్రజా జ్యోతి

కొండారెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి లక్ష సాధనకు చర్యలు తీసుకోవాలని,కొండారెడ్డిపల్లి అభివృద్ధి కోసం సమన్వయ చర్యలు చేపట్టాలని,అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టారని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారుల ఆదేశించారు. గురువారం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించి





కొనసాగుతున్న అభివృద్ధి పనులపై కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ భవనంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కొండారెడ్డిపల్లి లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తూ వాటిని వేగావంతంగా పూర్తి చేయాలని దసరా పండుగ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం,మిల్క్ బల్క్ కూలింగ్ సెంటర్ పనుల పురోగతిని పరిశీలించి,పనులను నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయాలని అధికారుల ఆదేశించారు.అభివృద్ధి పనుల అమలు ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత గల అంశమని అభివృద్ధి పనుల నిర్మాణంలో పరిమితం కాకుండా వాటి నాణ్యత పై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాల పటిష్టత,జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తుందని అందుకు అధికారులు సమన్వయం చేసి పని చేయాలని అన్నారు.గ్రామం లో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి, సెంట్రల్ లైటింగ్, మిషన్ భగీరథ పైప్ లైన్లను పరిశీలించారు.కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి జీవీ.రమేష్, కల్వకుర్తి ఆర్ డి ఓ శ్రీను, వంగూరు తహసిల్దార్ మురళి మోహన్, ఆర్ అండ్ బి ఈ ఈ నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్,విద్యుత్ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం కన్న కలలను సాకారం చేసి,శాస్త్రవేత్తలుగా ఎదగాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):
అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన సామర్థ్యం





పెంపొందించుకొనాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. గురువారం స్థానిక ఇండోర్ స్టేడియం గ్రౌండ్లో పాఠశాల విద్యార్థులకు సైన్స్ మరియు టెక్నాలజీ పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహించిన కలాం స్ఫూర్తి యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ,ఏపీజే అబ్దుల్ కలాంతో పాటు ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా తను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందన్నారు.నేటి సమాజంలో విద్యార్థులు వైజ్ఞానికత,నూతన ఆవిష్కరణలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని కలాం కన్న కలలను సహకారం చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు.ఫ్లో బస్సు ద్వారా రోబోటిక్స్ 3డి ప్రింటింగ్ ఏ ఆర్,వి ఆర్,ఎం ఎల్ వంటి సాంకేతికత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు మొబైల్ వినియోగించడం జరుగుతుందని,రాబోవు రోజులలో అన్ని పనులను రోబోటిక్ ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ యాత్ర ద్వారా ఆధునిక సాంకేతికతను నేరుగా పాఠశాలల విద్యార్థుల వద్దకు తీసుకువెళ్లి వారికి ప్రేరణ కల్పించడం సంతోషించదగ్గ విషయం అన్నారు.విద్యార్థులు సాంకేతికత పట్ల అవగాహన పెంపొందించుకొని కలాం స్ఫూర్తితో ముందుకు సాగాలని,సైంటిస్టులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఫ్లో బస్సులో ఏర్పాటు చేసిన టెక్నాలజీని శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ వీక్షించారు.విద్యార్థులకు ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఈ యాత్ర విజయవంతంగా నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలాం స్ఫూర్తి యాత్ర నిర్వహకులకు సూచించారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,అబ్దుల్ కలాం కళలను సహకారం చేసేందుకు ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని పాఠశాల విద్యార్థులకు ప్రేరణ కల్పించాలనే ఉద్దేశంతో"కలాం స్ఫూర్తి యాత్ర"నిర్వహించడం ముఖ్య ఉద్దేశం అన్నారు.నేటి సమాజం సాంకేతికంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని,నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని,దేశాభివృద్ధికి సాంకేతికత ఎంతో అవసరమని,సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. కలాం స్ఫూర్తి యాత్రలో భాగంగా బస్సులో ఏర్పాటు చేసిన 16 అంశాలతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని తిలకించే విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలన్నారు. వంద మంది చేసే పనిని ఈరోజు ఒక కంప్యూటర్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, రాబోవు రోజులలో సాంకేతికంగా ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులచే ముఖ్య అతిథులకు ఘనంగా మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి జితేందర్,ఉపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు,కళ స్ఫూర్తి యాత్ర సీఈఓ మధులాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్ల నాటి చరిత్ర గల శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

### ఉత్తర ద్వారంలో దర్శనం ఇవ్వనున్న శ్రీ మహా విష్ణుమూర్తి

### భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 09 (ప్రజా జ్యోతి):
నేడు వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం, ముక్కోటి ఏకాదశి సందర్భంగా మఖ్తల్ పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ శ్రీ శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో జనార్ధన స్వామి ఉత్తర ద్వారంలో శ్రీ మహా విష్ణుమూర్తి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకోగలరని ఆలయ అర్చకులు తెలిపారు. ఎంతో విశిష్టత కలిగిన అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ నాగరేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారంలో భక్తులచే జనార్ధన స్వామిగా పిలవబడే శ్రీ మహా విష్ణుమూర్తి అవతారంలో భక్తులకు స్వామివారు దర్శనమిస్తున్నాడు. నేడు ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని శ్రీ విష్ణుమూర్తికి ప్రత్యేక అభిషేకాలతో పాటు అలంకరణ చేసి పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 6:30 నుండి ఆలయ ఉత్తర ద్వారంలో శ్రీ మహా విష్ణుమూర్తి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఇప్పటికే భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాకతీయుల కాలం నాటి చరిత్ర గల ఈ



శ్రీ నగరేశ్వర ఆలయం ఎంతో విశిష్టత కలిగి ఉంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని మారుతి నగర్ లో గల అతి పురాతనమైన శ్రీశ్రీ నాగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారంతో ఉన్న ఉపాలయంలో శ్రీ విష్ణుమూర్తి (జనార్ధన) స్వామి పేరుతో భక్తుల నుండి పూజలు అందుకుంటున్నారు. మఖ్తల్ పట్టణంలో అత్యంత పురాతనమైన సుందరమైన విగ్రహంతో శ్రీ విష్ణుమూర్తి ఆలయం ఉందని ఈ ప్రాంతవాసులకు మరి కొంతమంది భక్తులకు మాత్రమే తెలుసు. నాగరేశ్వరస్వామి దేవాలయం ప్రధాన ముఖ ద్వారం ద్వారా ఆలయంలోకి అడుగుపెట్టినప్పుడు మొదటగా మనకు ఎంతో ప్రసిద్ధిగాంచిన శివలింగం దర్శనమిస్తుంది. అందులోనే ఉపాలయంగా ఉత్తరం వైపు ఉత్తర ద్వారం గల



అత్యంత సుందరమైన శంకు చక్రాలు గదా ధరించిన జనార్ధన స్వామిగా పిలవబడే శ్రీ మహా విష్ణుమూర్తి దర్శనమిస్తాడు. ఈ ఆలయ పరిసర ప్రాంతాలలో 500 సంవత్సరాల నాటి నాగదేవతల శిల్పాలు దర్శనమిస్తాయి. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం కలిగిన శ్రీ మహావిష్ణుమూర్తి దేవాలయాలను దర్శించుకోవడానికి భక్తులు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. ఈ ఆలయంలో జనార్ధన స్వామిగా పిలవబడే శ్రీ విష్ణుమూర్తిని దర్శించుకుంటే సర్వపాపాలూ వైదొలగుతాయని ఉడిపి పీఠం ధర్మ ప్రచారక్ విద్వాన్ కె.రాఘవేంద్ర చారి అన్నారు. అందుకుగాను ఈ సంవత్సరం ఆలయానికి ఉత్తరం వైపు ప్రత్యేకంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు నూతనంగా ఉత్తర ద్వారం ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన:జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి09:
నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి శివారులో గల సర్వే నంబర్ 17 లోని ప్రభుత్వ భూమిని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.ఆ సర్వే నెంబర్ లో మొత్తం ఎంత భూమి ఉందని ఆర్డిఓ రాంచందర్ నాయక్ ను అడిగారు.గుట్ట



ప్రాంతమైన 17 సర్వే నంబర్ లో మొత్తం 57.28 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని ఆర్డీవో తెలపగా, వాటిలో సోలార్ పవర్ ప్లాంట్ కు అనువైన దక్షిణభాగ 10 ఎకరాల భూమిని గుర్తించి నివేదిక తయారుచేయాలని కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లను ఏర్పాటు



చేసేందుకు అన్ని జిల్లాలలో అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఈ నెల 8 న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లను ఆదేశించిన విషయం విధితమే.అందులో భాగంగానే గురువారం జిల్లా కలెక్టర్ మండలంలోని అప్పిరెడ్డిపల్లి శివారులో గల 17 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.జిల్లా మొత్తంగా అన్ని మండలాల్లో దాదాపు 196 ఎకరాల ప్రభుత్వ స్థలాలలో మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వాన్ని నిబంధనల మేరకు కలెక్టర్ గురువారం అప్పిరెడ్డిపల్లి శివారులోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.అనంతరం ఆర్డిఓ రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు మండలంలోని బైర%శీ%కొండ,అమ్మిరెడ్డిపల్లి లో గల ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిటి రామకృష్ణ, సర్వేయర్,ఆర్ ఐ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా మాట తప్పడంపై మగానూర్,కృష్ణ మండలాలలో బిఆర్ఎస్ నిరసన

### రైతులకు రైతు భరోసా 15వేల రూపాయలు ఇవ్వకపోతే నిరసన కార్యక్రమాలు ఆగవు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 09 (ప్రజా జ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో గద్దెనికేందుకు అమలు కానీ ఉచిత హామీలు ఇచ్చి ఇప్పుడు గద్దెనెక్కినంక రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ రైతు భరోసా కింద ఎకరానికి రైతులకు 15వేల రూపాయలు ఇవ్వకుండా మాట తప్పినందుకు నిరసనగా గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్



నియోజకవర్గంలో మాగనూర్,కృష్ణ మండలాలలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు,మఖ్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా సహాయం కింద 15 వేల నుండి 12 వేల రూపాయలు కుదించడాన్ని బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు రైతు భరోసా పథకం పేరుతో రైతులకు ఇస్తానన్న 15వేల రూపాయలు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తూ మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. ప్రభుత్వం రైతులకు రైతు భరోసా క్రింద పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు పన్నెండు వేల రూపాయలకు చేయడం సిగ్గుచేటు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రేపు రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని వారు ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని బూటకపు మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వారు అన్నారు.
ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు ఇవ్వకపోతే తమ పార్టీ పిలుపు మేరకు గ్రామ గ్రామాలలో నిరసన కార్యక్రమాలు ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు.
అనంతరం పళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాగనూర్,కృష్ణ మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి,శివరాజ్ పాటిల్,వెంకటయ్య, శంకరయ్య,ఈశ్వర్ యాదవ్,రవి,పురుషోత్తం గౌడ్,మలింగా,శివప్ప,అమ్రేష్,రామకృష్ణ, నరసింహ,దేవా తదితర టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాల్యాన్ని,బాలల హక్కులను హరించడం నేరం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 09 (ప్రజాజ్యోతి ప్రతినిధి):
ఆపరేషన్ స్మైల్ లో భాగంగా బాల కార్మికులు భిక్షాటన చేస్తున్న వీధి బాలలను గుర్తించి వారికి ఆశ్రమం కల్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఆపరేషన్ స్మైల్ జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు.బాల్యాన్ని బాలల హక్కులను హరించడం నేరమని,14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని అన్నారు.14 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలను పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో,పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందన్నారు.బాల కార్మికులతో పాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ స్మైల్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఆపరేషన్ స్మైల్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 18 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయముతో పని చేయాలన్నారు.ఇటుక బట్టీల్లో,భవన నిర్మాణాల్లో పని చేసే పిల్లలను గుర్తించి వారిని కాపాడాలని డీసిపీఓలను ఆదేశించారు.ఇలాంటి బాలలు ఎక్కువగా రైల్వేస్టేషన్ లు,బస్ స్టేషన్లలో ఉంటారని,టీములు ఈ ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమమును సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు.జిల్లాలో అక్షరాస్యత శాతం పెంపొందించేందుకు డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యంగా డ్రాప్ అవుట్ లు గట్టు కేటి దొడ్డి ఐజ రాజోలి మండలాలలో ఎక్కువగా ఉన్నందున ప్రత్యేక దృష్టి



సారించాలన్నారు.బాలలో పాఠశాలలకు రాకుండా కాటన్ పత్తి మిరప చేనులలో కూలీ పనులకు వెళ్లడం జరుగుతుందని అందువల్ల జిల్లాలో ఉత్తీర్ణత శాతం పడిపోతుందన్నారు.ప్రస్తుతం జిల్లాలో పాఠశాలకు రావడం మానేసిన181 మంది డ్రాప్ అవుట్లను గుర్తించడం జరిగిందని,వీరిని తిరిగి పాఠశాలల్లో చేర్పించాలన్నారు.జిల్లాలో రిస్క్ చేసి పునరావాసం కల్పించిన వివరాలను ప్రతివారం పత్రిక ముఖంగా తెలియజేయాలని సూచించారు."పోషణ్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా న్యూట్రీషియన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ,మానవ వనరులు ఆరోగ్యంగా ఉంటే దేశాభివృద్ధి జరుగుతుందని, గర్భిణీలు బాలింతలకు మంచి పౌష్టికాహారం అందిస్తే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో ఏఎన్ఎం లు,ఆశా వర్కర్లు చురుకుగా పని చేసి గర్భిణీలు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ఎప్పటికప్పుడు వారికి వ్యాక్సినేషన్ చేపట్టాలని సూచించారు.గర్భిణీలు రక్తహీనత బారిన పడకుండా పోస్టిక విలువలు గల బాలామృతం కోడిగుడ్లను అందించాలని సూచించారు.అంగన్వాడి కేంద్రాలలోనే పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన టీకాలు,చికిత్సలు అందించడం ద్వారా పిల్లలు కీలకమైన దశలో వారి ఆరోగ్య పరిస్థితి మెరుగు పడుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,జిల్లా శిశు సంక్షేమ అధికారిని సునంద,వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హార్టికల్చర్ అధికారి అక్బర్,సిపిఓ లక్ష్మణ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, అదనపు పిడి నర్సింలు,డిఎస్పీ మొగల్లయ్య,ఏఆర్ డి ఎస్ పి నరేందర్ రావు,చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ సహదేవుడు,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్,డిసిపిఓ నరసింహులు,సిడిపిఓలు, ఎన్.జీ.ఓలు,చైల్డ్ లైన్ సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ నాయక్ కు ఘన సన్మానం..

**-గ్రామీణ ప్రాంతాల్లోని యువత రమేష్ నాయక్ ను ఆదర్శంగా తీసుకోవాలి**
**-యువత చదువుతో పాటు సామాజిక రాజకీయ అంశాల పై అవగాహన కలిగి ఉండాలి**
**-శాలువా కప్పి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

సంగెం,(ప్రజాజ్యోతి):
మండలంలోని ఏల్గుర్ స్టేషన్(రామచంద్రునాయక్ తండా) గ్రామానికి చెందిన గుగులోత్ రమేష్ నాయక్ ఇటీవల కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి చరిత్ర విభాగంలో పి.హెచ్.డి.పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా



గురువారం రోజున పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తండాలోని పేద కుటుంబంలో జన్మించిన రమేష్ నాయక్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్డి పట్టా అందుకోవడం అభినందనీయం అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువత రమేష్ నాయక్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదువుకొని సామాజికంగా ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచించారు.అనంతరం రమేష్ నాయక్ కు శాలువా కప్పి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత చదువులకై సూచనలు సలహాలు అందించాలని రమేష్ నాయక్ కు ఎమ్మెల్యే సూచించారు.యువత చదువుతోపాటు సామాజిక,రాజకీయ అంశాల పై కూడా అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల నాయకులు,కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రామ శ్రీనివాస్ వర్ధంతి వేడుకలు..

సంగెం,(ప్రజాజ్యోతి):
పద్మశాలీల ఐక్యతకు,అభ్యున్నతికి ఎనలేని సేవ చేశారని,భారత దేశ చరిత్రలోనే పద్మశాలి సంఘంను తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వపరంగా సంఘంను రిజిస్ట్రేషన్ చేసిన ఘనత రామ శ్రీనివాసుకే దక్కుతుందని పద్మశాలి సంఘం రాష్ట్ర అధికార






ప్రతినిధి కండగట్ల నరహరి అన్నారు.గురువారం రోజున సంగెం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో రామ శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ..రామ శ్రీనివాస్ మోక్షారామా ఫౌండేషన్ పేరుతో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారని,అమ్మ ఒడి పేరుతో అనాథలు,వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.నిత్యం పద్మశాలి సమాజ శ్రేయస్సు కోసం తపించే వారు అని,శ్రీనివాస్ మరణం పద్మశాలి సమాజానికె కాదు యావత్ తెలంగాణ కి తీరని నష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మండలం లో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన



గార్ల,జనవరి 9 (ప్రజా జ్యోతి)
గార్ల మండలంలోఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య 10 వ తారీకు శుక్రవారం గార్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, చేయనున్నారు. వాటి వివరాలు మధ్యాహ్నం 12 గంటలకు గార్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణం లో ఇందిరమ్మ ఇల్లు నమూనా భవనానికి శంకుస్థాపన అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, సీఎం అర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేయనున్నారు. కావున మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు ప్రకటన లో పేర్కొన్నారు.

## ఆరు గ్యారెంటీ లను క్షేత్ర స్థాయిలో అమలు చేసేంత వరకు పోరాటాలు

**ఇంటింటి సర్వే లో వెల్లడించిన సమస్యలపై సిపిఎం భారీ ధర్నా**

గార్ల,జనవరి 9(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను వెంటనే అమలు చేసి పేదలు,రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్,అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. సిపిఎం అధ్వర్యంలో ఇటీవల చేపట్టిన ఇంటింటి సర్వే లో సర్వే బృందం దృష్టి కి వచ్చిన పలు సమస్యలను పరిష్కరించాలని సిపిఎం అధ్వర్యంలో స్ధానిక తహశీల్దారు,ఎంపిడివో కార్యాలయాల ఎదుట గురువారం భారీ ప్రదర్శన చేపట్టారు.డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు రవీందర్, ఎంపిడివో మంగమ్మ లకు అందజేశారు.ముందుగా సిపిఎం కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గుండా అయా కార్యాలయాల వరకు భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కె.ఈశ్వర్ లింగం, వి.పెద్ద వెంకటేశ్వర్లు,ఎ.వీరాస్వామి, యం.నాగమణి,బి.లోకేశ్వరావు, ఎస్.కె మౌలానా,జె.సత్యం,కై.బాబు, వి.కొండయ్య, వి.పద్మ,ఎస్. నాగరాజు,వెంకటరెడ్డి, వీరభద్రం,మల్లయ్య, ప్రవీణ్, సర్వర్, తదితరులు ఉన్నారు.



# రైతు రుణమాఫీని త్వరగా పూర్తి చేయండి...

మంగపేట, జనవరి 08(ప్రజా జ్యోతి ):
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియను వేగవంతం చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ యం కోదండ రెడ్డి కి జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి విజ్ఞప్తి చేశారు గురువారం నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి పసుపు పరిశోధనా స్థానం సందర్శన కార్యక్రమంలో భాగంగా సాంబశివరెడ్డి కోదండ రెడ్డితో భేటీ అయి వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు రైతు రుణమాఫీ పూర్తికాక రైతాంగం అనేక ఆర్థిక కష్ట నష్టాలను ఎదుర్కొంటుందని రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసేందుకు చివరి విడత నిధులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు ఏటూరు నాగారం వద్ద స్పైస్ పార్క్ ఏర్పాటు చేసి సుగంధ పారిశ్రామిక వాడ ని అభివృద్ధి చేయాలని కోరారు త్వరలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లో పర్యటనకు రావాలని రైతు కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను సాంబశివ రెడ్డి కోరారు ఈ సందర్భంగా రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి సాంబశివరెడ్డి సుగంధ ద్రవ్యాలను బహుకరించారు అనంతరం తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డిని సాంబశివరెడ్డి కలిసి గోవిందరావుపేట తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ప్రాసెసింగ్ ప్లాంటు సందర్శణకు రావాలని అదేవిధంగా తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వరి విత్తన ఉత్పత్తి విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన అధికారులతో పాటు స్పైసెస్ బోర్డ్ నిజామాబాద్ డిడి సుందరేషన్ విశ్రాంత డిడి డాక్టర్ గాది లింగప్ప తదితర అధికారులతో పాటు వికాస్ అగ్రీ ఫౌండేషన్ వైస్ చైర్మన్



పచ్చిపులుసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి వీడి జనంలోకి రండి

## అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కుటుంబానికి ఎస్పీ పరామర్శ

భూపాలపల్లి బ్యూరో జనవరి 9 (ప్రజాజ్యోతి)
మావోయిస్టు నేత మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అడవి వీడి జనసంద్రం లోకి రావాలని జిల్లా ఎస్పీ కిరణ్ కారే అన్నారు. గత 30



ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేత మచ్చ సోమయ్య కుటుంబాన్ని ఎస్పీ గురువారం సందర్శించారు. భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు, మచ్చ సోమయ్య, ఇంటికి వెళ్లి ఆయన భార్య సుగుణమ్మకు దుప్పట్లు, మెడికల్ కిట్, నిత్యవసర వస్తువుల సరుకులను ఎస్పీ అందజేసి, అజ్ఞాత మావోయిస్టు కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు. సోమయ్య కుటుంబ సభ్యులకు ఏలాంటి సమస్యలు ఎదురైన అవసరమైన వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ పోలీసుల నిఘా పటిష్ఠంగా ఉందని,



ఇప్పటికే తెలంగాణకు చెందిన అనేక మంది మావోయిస్టులు ఎన్కౌంటర్ లలో హతమయ్యారని అన్నారు. అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సోమయ్య ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే, ఆయనపై ఉన్న రివార్డ్ మరియు ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎస్పి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

## - మరిపెడ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్

మరిపెడ,జనవరి09(ప్రజాజ్యోతి)
రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో వాటిపై



అవగాహన ఉండాలని మరిపెడ సబ్ ఇన్స్పెక్టర్ గంద్ర సతీష్ కుమార్ సూచించారు.మరిపెడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సై గంద్ర సంతోష్ కుమార్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సోషల్ మీడియాకుసంబంధించినటువంటి ఇంస్టాగ్రామ్,ఫేస్బుక్,వాట్సప్ వాడడంలో చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.ఫోటోలు అప్లోడ్ చేసినట్లయితే వాటిని మార్ఫింగ్ చేసి డబ్బుల కోసం సైబర్ నేరగాళ్లు బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉన్నదని వివిధ ఉదాహరణలతో వివరించారు.ఎట్టి పరిస్థితుల్లోను బ్యాంకు ఎకౌంట్ నెంబర్ గాని,ఓటీపి లు గాని ఫోన్ లో ఎవరికీ చెప్పరాదని అన్నారు.పిల్లలు మొబైల్ లో గేమ్స్ ఆడటం ద్వారా కూడా వారి తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పొదుపు చేసుకున్న డబ్బులను కోల్పోతున్నారు. విద్యార్థులు ఇంటికెళ్లాక వారి కుటుంబ సభ్యులకు,ఇరుగుపొరుగు వారికి స్నేహితులకు అవగాహన కలగ చేయాలని చెప్పారు.వారికి ఎలాంటి సమస్యలున్నా డయల్ 100 కు ఫోన్ చేయాలని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించిన విషయాలు నేరం జరిగిన వెంటనే 1930 కు ఫోన్ చేసి చెప్పాలని అన్నారు.విద్యార్థినీ విద్యార్థులు ఒక గోల్ ఎంచుకొని తగిన విధంగా కృషిచేసి గమ్యం చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులు అనంతరావు,స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్,ఏఎస్ఐ హనుమంతు,హెడ్ కానిస్టేబుల్ వీర్య, కానిస్టేబుల్ శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు భద్రతా మాసోత్సవాలహకమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్లో



గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాల కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు జిల్లాలో జనవరి 31 వరకు నిర్వహించే కార్యక్రమాలకు ఆర్ అండ్ బి అధికారి నిర్దేశించిన ఆయా శాఖల అధికారులు వారు చేయవలసిన విధివిధానాలను రూపొందించి యాక్షన్ ప్లాన్ తయారు చేసి కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలలో 75% నుండి 80% డ్రైవర్ల తప్పిదాల వల్ల సంభవిస్తాయని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం మరియు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయనిహోవాటినిహనియంత్రించడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 12 న జరిగే బస్సు కళా కారుల యాత్రను జయప్రదం చేయండి

మంగపేట,జనవరి09(ప్రజా జ్యోతి )
ములుగు జిల్లా మంగపేట మండలం లో అంబేద్కర్ భవనం లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమం యంఎస్పీ అధ్యక్షులు ఇసంపెల్లి సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా మంగపేట మండల ఇంచార్జి ఎంపెల్లి శంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ జరిగే డప్పు కళాకారుల యాత్ర ను 12 నాడు బృందాలను విజయవంతం చేయాలి అని పిలుపు నిచ్చారు.అదే విదంగా పిబ్రవరి 7న హైదరాబాద్ లో లక్ష డప్పులు వేయి గొంతులను



కూడా విజయవంతం చేద్దాం అని అన్నారు.ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతులు - లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం.ఎస్సీ వర్గీకరణ మాదిగల ఆకాంక్ష అన్నారు.30 సంవత్సరాల దండోరా ఉద్యమ పోరాటం జాతి కోసం జాతి భవిష్యత్తు కోసం మందకృష్ణ మాదిగ అన్న దండోరా ఉద్యమా పోరాటం ద్వారా ఎన్నో సాధించుకోవడం జరిగినది..ఫిబ్రవరి 7 తేదీన వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతం జయహొ మందకృష్ణ మాదిగ జయహొ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అన్నారు.ఈ కార్యక్రమం లో పరికీ శ్రీను మాదిగ,గాజర్ల రాజు మాదిగ, గుగ్గిల్ల సురేష్ మాదిగ,యాసం హరీష్ మాదిగ,లంజాపెల్లి సారయ్య మాదిగ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఉద్యమించాల్సిన బాధ్యత మాదిగ విద్యార్థులదే..

**- ఎమ్మార్పీఎస్ మరిపెడ మండలం వైస్ ప్రెసిడెంట్ తప్పెట్ల సురేష్**

మరిపెడ,జనవరి09(ప్రజాజ్యోతి)
భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ఉప కులాలను మోసం చేస్తున్నాడని, ఆ మోసకారి రేవంత్ ప్రభుత్వం పై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగ విద్యార్థులు యుద్ధ సైనికులై ఉద్యమించాలని మరిపెడ మండలం ఉపాధ్యక్షుడు తప్పెట్ల సురేష్ అన్నారు.ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికే టీచర్ ఉద్యోగ నియామకాల్లో మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోయాయని మరల గ్రూప్ వన్,గ్రూప్ టూ,గ్రూప్ త్రీ మరియు హాస్టల్స్ వార్డెన్ తదితర ఇతర ఉద్యోగ నియామకాల పరీక్షలు నిర్వహిస్తూ ఎస్సి కోటాలో ఉన్న ఉద్యోగాలను మాదిగలకు దక్కకుండా



మాలలకు దోచిపెట్టే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం పై మాదిగ విద్యార్థులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని మన ఉద్యోగాల కోసం హక్కుల కోసం భవిష్యత్తు కోసం యుద్ధ సైనికులుగా మారి వర్గీకరణను అమలు చేయించుకోవాలని కోరారు.ఎస్సీ వర్గీకరణను తక్షణమే రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ తీసుకునే ఉద్యమ కార్యాచరణకి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 19 మందికి జరిమానా

వరంగల్ సిటీ, జనవరి 9(ప్రజాజ్యోతి):
మద్యం తాగి వాహనం నడిపి డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 18 మందికి మేజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం గురువారం రూ.16400 లు జరిమానా విధించారు. అదే విధంగా సయ్యద్ హుస్సేన్ అనే వ్యక్తికి 2



రోజుల సామాజిక సేవ శిక్ష పడగా వరంగల్ తహశీల్దార్ వద్దకు పంపించారు. మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు రూ. 1000ల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు.

## కార్యదర్శి బదిలీని నిలుపుదల చేయాలి

కమలాపురం కాంగ్రెస్ పార్టీ

మంగపేట, జనవరి 08(ప్రజా జ్యోతి ):
మండలంలోని కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు



నిర్వహిస్తున్న జంపాల అరుణ్ కుమార్ బదిలీని నిలిపి వేయాలని కమలాపురం కాంగ్రెస్ పార్టీ మూకుమ్మడి తీర్మానం చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు బేవర సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది స్వార్థపరుల ప్రయోజనాల కోసం గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న కార్యదర్శిని జిల్లా అధ్యక్షుడు అశోక్, మంత్రి సీతక్కకు తప్పుడు సమాచారం ఇచ్చి బదిలీ చేయించడం బాధాకరమని అన్నారు.నాయకులమని చెప్పుకుంటున్న తుడి భగవాన్ రెడ్డి,పెద్ది నర్సింహారావు అనే వ్యక్తులకు వర్క్ లు ఇవ్వలేదని అక్కసుతో గ్రామ అభివృద్ధిని అడ్డుకోవాలని కార్యదర్శిని బదిలీ చేయించారని దీనిపై హై కమాండ్ పునరాలోచన చేసి కార్యదర్శి బదిలీని నిలిపి వేయాలని కోరారు.స్వార్థప్రయోజనాల కోసం పార్టీని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న తుడి భగవాన్ రెడ్డి,పెద్ది నర్సింహారావులను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పార్టీ కార్యక్రమాలను ముకుమ్మడిగా వ్యతిరేకించి బహిష్కరిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు చింతా పున్నారావు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య,నాయకులు ఐరెడ్డి సాంబరెడ్డి, సిద్దాబత్తుల జగదీష్, నిమ్మల రాంబాబు,వేమా రవి, మాజీ ఎంపిటిసి సభ్యులు చింతా సురేష్, లావుడియా శ్యామలాల్,మాజీ గ్రామ అధ్యక్షుడు తలారి గోపాలరావు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసభ్యంగా ప్రవర్తించిన పిఈటి ఉద్యోగం నుంచి తొలగింపు

మహాముత్తారం,జనవరి 9. ప్రజాజ్యోతి
మండలంలోని దొబ్బలపాడు ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించి, దూషించిన (ఔట్సోర్సింగ్ ఉద్యోగి) వ్యాయామ ఉపాధ్యాయుడు మంతెన భాను ప్రకాష్ ను ఉద్యోగం నుంచి తొలగిస్తు తెలంగాణా ప్రభుత్వ ఆదర్శ పాఠశాల అదనపు డైరెక్టర్ శ్రీనివాస చారి ఆదేశాలు జారీ చేసినట్లు దొబ్బలపాడు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రవి తెలిపారు.

# ఘనంగా భారత దేశ మొట్ట మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు**

భువనగిరి,జనవరి 9(ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో భారతదేశ మొట్ట మొదటి ముస్లిం,మహిళా ఉపాధ్యా యురాలు మరియు సావిత్రి బాయ్,పూలే సహచరురాలు ఫాతిమా షేఖ్ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణం లోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద వారి చిత్ర పటానికి,పూల తో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా ముస్లిం,జేఏసీ నాయకులు ఎండీ ఇంతియాజ్ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ భారతదేశం



లో బాలికల విద్య కొరకు,పాటుపడిన మహిళ ఫాతిమా షైక్ అని నాడు సావిత్రి బాయ్ పూలే కు తన,సొంత అన్న షైక్ ఉస్మాన్ ఇంట్లో బాలికల పాఠశాల ను స్థాపించడం కొరకు ప్రదేశాన్ని ఇచ్చారని తెలిపారు. మైనారిటీ గురుకులాలలో అధికారికంగా జయంతి ని జరిపే విధంగా ఆదేశాలు జారీచేసిన ముఖ్యమంత్రి కి మైనారిటీ చైర్మన్ ఫహీం ఖురేషి భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గార్లకు,భువనగిరి ముస్లిం జేఏసీ తరపున ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో భువనగిరి ముస్లిం జేఏసీ నాయకులు షరీఫ్,జావీద్ ఖాద్రి,సిరాజ్ ఆబేద్ అలీ,అమిర్ అలీ హమీద్ పాషా,సిరాజ్ నేహాల్, అమానత్ అలీహఫీజ్,లతీఫ్, నేహాల్,అప్పు నాయకులు ఈరపాక నర్సింహ శివలింగం,వడిచర్ల కృష్ణ, కొడారి వెంకటేష్,కొత్త బాల్ రాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత్ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి

భువనగిరి,జనవరి 9(ప్రజాజ్యోతి)
లిఆధునిక భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా భవనగిరి పట్టణంలోని టైమ్స్ జూనియర్ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్,రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ డాక్టర్.షేక్.హమీద్




పాశ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మరియు ఫాతిమా షేక్ స్ఫూర్తితో అమ్మాయిలు తమ చదువులను కొనసాగిస్తూ వివిధ రంగాలలో ముందుకెళ్లాలని తెలిపారు. మహిళల విద్య విషయం లో భారత చరిత్రకారులు ఎవరినైనా మరచిపోయారు అంటే అది ఫాతిమా బేగం షేక్ అని తెలిపారు.జోతిబా పూలే పోరాడుతున్న కులతత్వ%శీ% మరియు బ్రాహ్మణ వ్యతిరేక చర్యల కారణంగా జ్యోతిబా పులే తండ్రి అతనిని తన ఇంటి నుండి బహిష్కరించినప్పుడు, ఫాతిమా బేగం షేక్ అతనిని తన ఇంట్లో ఆశ్రయమిచ్చారు. ఫాతిమా షేక్ ఇంట్లోనే పులే దంపతులు మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు, ఫాతిమా గ్రామాలకు వెళ్లి తమ కుమార్తెలకు విద్యను అందించడానికి అక్కడి ప్రజలను ప్రేరేపించారని అన్నారు.వర్ణ వ్యవస్థ, కుల అహంకారం అధికంగా ఉన్న ఆ నాటి సమాజ%శీ% లో సాంఘిక సమానత్వం సాధన,స్త్రీ విద్య వ్యాప్తి కోసం సావిత్రి భాయి పూలే చేస్తున్న కార్యక్రమాలలో ఫాతిమా షేక్ తన సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు.ఫాతిమా షేక్ విద్య కోసం,ప్రజలను చైతన్యపరిచేందుకు వెళ్ళినప్పుడు,చాలా సార్లు ప్రజలు రాళ్ళు విసిరారు మరియు కొన్నిసార్లు పేడ విసిరివేయబడిందని అయినప్పటికీ తాను వెనుకడుగు వేయకుండా అనుకున్న లక్ష్యం వైపు ముందుకెళ్లారని అన్నారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అవినాష్ (సోను)ప్రిన్సిపల్ వెంకన్న, లెక్చరర్లు.జి గోవింద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి మండల బీజేపీ అధ్యక్షులుగా రెండవసారి దాచేపల్లి నర్సింహా ఎన్నిక

### –జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మంటిపల్లి శ్రీశైలం

నాంపల్లి,జనవరి,09(ప్రజా జ్యోతి):
మండల బీజేపీ నూతన అధ్యక్షులుగా రెండవసారి దాచేపల్లి నర్సింహా మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మంటిపల్లి శ్రీశైలంను ఏకగ్రీవంగా నియమిస్తూ జిల్లా



సంస్థగత ఎన్నికల అధికారి కట్ట సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా దాచేపల్లి నర్సింహా, మంటిపల్లి శ్రీశైలం మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికలో బీజేపీ పార్టీని గ్రామ స్థాయిలో గెలిపించే దిశగా పని చేస్తమన్నారు. దేశం కోసం ధర్మం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం భారతీయ జనతా పార్టీ పని చేస్తుందన్నారు. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ అనే అంత్యోదయ సిద్ధాంతం కోసం పని చేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని కొనియాడారు.

## హెచ్ ఎం పి వి వైరస్ పై ఆందోళన వద్దు.. జాగ్రత్తలు తీసుకుంటే చాలు..!

తుంగతుర్తి, జనవరి 9, (ప్రజా జ్యోతి):



హెచ్ఎంపివీ వైరస్ పై ఆందోళన వద్దని తుంగతుర్తి ఏరియా ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మణిదీప్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...చలికాలంలో దగ్గు, జలుబు రావడం సాధారణమని ఆయన పేర్కొన్నారు. అడినో వైరస్ లాగానే హెచ్ఎంపీవీ వైరస్ ఉంటుందని తెలిపారు.ఈ వైరస్ చిన్న పిల్లల్లో, వృద్ధుల్లో గొంతులో ఉండకుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ వైరస్ సోకకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం చేయాలన్నారు.సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. జలుబు ఉన్నవారు మిగతా వారికి దూరంగా ఉండాలంటున్నారు. ఇంట్లో ఎవరికైనా జలుబు వస్తే కుటుంబ సభ్యులకు దూరంగా ఉండాలని,ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఆస్తమా ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగాల నియమకం ఏంటి..?

- పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి
- గిరిజన ఉన్నతాధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గిరిజన గురుకుల సొసైటీలో అక్రమంగా చేపట్టిన ఉద్యోగాల పై పూర్తిస్థాయి విచారణ చేపట్టి అందుకు బాధ్యులైన ఉన్నతాధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ లు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గిరిజన గురుకులాల కళాశాలల కార్యదర్శి, జిల్లా కలెక్టర్, గిరిజన గురుకులాల ఆర్సిఓకు ఎలాంటి సమాచారం లేకుండా అక్రమంగా నియామకం చేపట్టిన పోస్టులపై విచారణ చేపట్టాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గిరిజన గురుకులాలలో అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా



ఎలాంటి ఏజెన్సీ గాని, జిల్లా కలెక్టర్ పర్మిషన్ లేకుండా కనీసం గిరిజన గురుకుల కార్యదర్శికి సమాచారం లేకుండా నల్గొండ జిల్లాలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరు మీద అడ్డగోలుగా లక్షలాది రూపాయలను తీసుకొని పోస్టులను అమ్ముకున్నారని ఆరోపించారు.
నల్లగొండ జిల్లాలోని దామచర్ల మండలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల లో ఇటీవల కాలంలో ల్యాబ్అసిస్టెంట్ పోస్టును భర్తీ చేశారని, అయితే ఈ భర్తీ విషయం జిల్లా కలెక్టర్, ఆర్సిఓకు పాఠశాల ప్రిన్సిపాల్ కు కూడా ఎలాంటి సమాచారం లేదన్నారు. ఓ పాఠశాల కళాశాలగా అప్ గ్రేడ్ అయి సుమారు నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు జీవో లేదని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతి, జీఓ, పత్రిక ప్రకటనలు లేకుండా ముఖ్యంగా సాంక్షన్ పోస్ట్ లు లేకుండా ఏ విధంగా ఉద్యోగాలను భర్తీ చేశారో ఉన్నత స్థాయి అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదే స్కూల్ లో గత 4నెలలు గా పనిచేస్తున్న ఏఎన్ఎం కు నేటికీ జీతం లేదు. అదేవిధంగా ఇదే పాఠశాలలో మరో ముగ్గురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వర్కర్లు గా నియమించడం జరిగింది. ఇటీవల కాలంలో అవంతిపురం గురుకుల పాఠశాలలో అటెండర్ పోస్ట్ ను కూడా భర్తీ చేశారు. నల్లగొండ జిల్లాలో ఇలా చెప్పుకుంటూ పోతే అడ్డగోలుగా అవుట్సోర్సింగ్ పోస్టులలో అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వాన్ని గిరిజన గురుకులాల సొసైటీని రోడ్డుపాలు చేసిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఒక ప్రత్యేకమైన కమిటీ వేసి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉద్యోగాల అవకతవకలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిని వెంటనే సర్వీసు నుంచి రిమూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ల్యాబ్ అసిస్టెంట్ గా వచ్చిన వారిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ ను కలిసిన వాళ్ళ లో డివైఎఫ్ఐ సహాయ కార్యదర్శి మహేష్ నవదీప్, కిరణ్ స్పందన, సిరి, కోటేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసవం అనంతరం కూడా పర్యవేక్షణ అవసరం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
### మర్రిగూడ సిహెచ్సి సెంటర్, గిరిజన హాస్టల్ ఆకస్మిక తనిఖీ
### వార్డెన్ అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
మొదటి సారి ప్రసవం అయిన కేసుల విషయంలో ప్రసవం తర్వాత కూడా వైద్యులు వారిని పరీక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డాక్టర్లకు సూచించారు. గురువారం ఆమె నల్గొండ



జిల్లా, మర్రిగూడ 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఔట్ పేషెంట్ల వివరాలు, స్టాఫ్ వివరాలు, మందులు, ఆస్పత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు తదితర అంశాలను పరిశీలించారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాలు, ఇమ్యునైజేషన్ వంటి వాటిపై అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో తగినంత మంది డాక్టర్లు, సిబ్బంది లేనందున ఇబ్బందిగా ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకు రాగా, సాధ్యమైనంత త్వరగా ఖాళీలన్నింటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రసవమైన తర్వాత మొదటి కాన్పుల కేసుల విషయంలో పూర్తి జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రసవం తర్వాత సైతం డాక్టర్లు ఫాలో చేయాలని చెప్పారు. అనంతరం జిల్లా



కలెక్టర్ గిరిజన బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేయగా వార్డెన్ అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి 7 వ తరగతి విద్యార్థులతో సైన్స్ పై ప్రశ్నలు, జవాబులను అడిగారు. వివిధ రకాల వైరస్ లు, బ్యాక్టీరియాల గురించి అడిగారు. వైరస్ లు రావడానికి గల కారణాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైరస్లు సోకిన తర్వాత చికిత్సలు, తదితర అంశాలపై పిల్లలకు బోధించారు. జిల్లా కలెక్టర్ వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, సిహెచ్ సి హాస్పిటల్ సూపరింటెండెంట్, ఇతర అధికారులు ఉన్నారు.

# సంకల్పం ముందు ఓడిన పేదరికం

### నిరుపేద కుటుంబం నుండి టిపిబిఓ గా ఎంపికైన బొల్లెద్దు గరునాథ్
### పేద విద్యార్థులకు తల్లిలా నిలిచిన జెడ్పి స్టడీ సెంటర్

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
నల్గొండ జిల్లా, నల్గొండ మండలం శేషమ్మ గూడెం కు చెందిన బొల్లెద్దు గురునాథ్ ది నిరుపేద కుటుంబం. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. తండ్రి సైదులు తాపీ మేస్త్రీ కాగా తల్లి వ్యవసాయ కూలి. గురునాథ్ కు ఓ తమ్ముడు ఉన్నాడు. రోజు పనికి వెళ్లి చెమటోడిస్తేనే కానీ పూట గడవని కుటుంభం వారిది. తినడానికి తిండి కూడా సరిగా లేని పరిస్థితుల్లో సైదులు బోలెద్దు గురునాథ్ ను కష్టపడి చదివించి ఒక పెద్ద అధికారిగా ఉద్యోగం సాధించేందుకు కారణమయ్యాడు. కాకతీయ యూనివర్సిటీ లో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ చదివిన గురునాథ్ ఎలాగైనా మంచి ఉద్యోగం సంపాదించి సమాజంలో ఒక ఉన్నత స్థానంలో ఉండి తన తల్లిదండ్రుల కష్టాలను తీర్చాలని నిశ్చయించుకున్నాడు. ఇందుకోసం నల్గొండ జిల్లా పరిషత్ స్టడీ సెంటర్ లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిమిత్తం చేరాడు.




అనుకున్నట్లుగానే కష్టపడి చదివి టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ అధికారిగా ఉద్యోగం సంపాదించాడు. తనలాంటి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారికి పేదరికం అడ్డు కాదని బోల్లెద్దు గురునాథ్ నిరూపించి తనలాంటి వారికి ఆదర్శంగా నిలిచాడు.బోల్లెద్దు గురునాథ్ టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ అధికారిగా ఎంపిక కావడం పట్ల శేషమ్మ గూడెం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మనల్ని మనం నమ్ముకోవడం, గట్టి ప్రయత్నం చేయడం,నిరంతర శ్రమ లాంటి సూత్రాలు పాటిస్తే తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఉన్నత స్థానాన్ని పొందవచ్చు అని బోలెద్దు గురునాథ్ అంటున్నాడు. తనకు టిపిబిఓ గా ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందని , ఇందుకు తన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారని, వారి కష్టాన్ని చూసి చలించిపోయి తాను ఎలాగైనా ఉన్నత ఉద్యోగాన్ని సాధించాలని కష్టపడి చదివి ఈ ఉద్యోగాన్ని సాధించినట్లు చెప్పారు. తాను టిపిబీవో ఉద్యోగం వచ్చినప్పటికీ ఇంకా ఉన్నత ఉద్యోగాన్ని సాధించేందుకు కృషి చేస్తానంటున్నాడు. గురునాథ్ ఉద్యోగాన్ని పొందడానికి మరో కారణం జిల్లా పరిషత్ స్టడీ సెంటర్ అని గురునాథ్ పేర్కొంటున్నాడు. నల్గొండ జిల్లా పరిషత్తు స్టడీ సెంటర్ తెలంగాణలోనే మంచి స్టడీ సెంటర్ అని, ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయని, పేద విద్యార్థులకు చదువుతోపాటు, మధ్యాహ్న భోజనం సైతం ఇస్తున్నారని, స్టడీ సెంటర్ ను పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి అనుగుణంగా తీర్చిదిద్దడంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి కృషి మరువలేనిదని, అలాగే జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి స్టడీ సెంటర్ లో సౌకర్యాల కల్పనకు ఎంతో కృషి చేశారన్నారు. తన లాంటి పేద విద్యార్థులకు తల్లిలా ఈ స్టడీ సెంటర్ నిలిచిందని, స్టడీ సెంటర్ లో సౌకర్యాలకు లోటు లేదని అంతేకాక, ఇటీవల ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లక్ష 25 వేల రూపాయలతో స్టడీ సెంటర్ లో పోటీ పరీక్షలకు చదివే అభ్యర్థులకు అన్ని రకాల పుస్తకాలను ఏర్పాటు చేయించారని, నిరుపేద అభ్యర్థులు ఈ స్టడీ సెంటర్ ను ఉపయోగించుకోవాలని బొల్లెద్దు గురునాథ్ అంటున్నాడు.

## అడ్డగూడూరు మండలంలో ఫెర్టిలైజర్ షాప్ లను తనిఖీ చేసిన ఏడిఏ పద్మావతి

అడ్డగూడూరు జనవరి 9 (ప్రజాజ్యోతి)
అడ్డగూడూరు మండల పరిధిలోని వివిధ ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ నిర్వహించిన ఆలేరు డివిజన్ ఏడిఏ పద్మావతి రైతులకు నాణ్యమైన మందులు అందించాలని అన్నారు. కల్తీ మందులు అని సమాచారం వస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అదేవిధంగా బొడ్డుగూడెం గ్రామంలో సమ్మెట మల్లయ్య అనే రైతు వరి పొలాన్ని సందర్శించారు.ఇప్పటివరకు మండలంలో 5,100 ఎకరాలలో వరి నాట్లు వేసినట్లు అంచనా వేశారు . రైతులతో మాట్లాడుతూ ముదురు వరినారు నాటు వేసే సమయంలో వరి కొనలను తుంచి వేయడం వలన వరిలో కాండం తొలిచూ పురుగు ఉద్రతి అరికట్టవచ్చు,పిలక శాతం అధికంగా ఉంటుందని వరి నాటు వేసే సమయంలో యూరియా డిఏపి నీ దమ్ము చేసే సమయంలో వేసుకోవాలి అన్నారు.యూరియా ని ఒక్కసారి కాకుండా 3,4 దఫాలుగా వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ పాండురంగ చారి, చౌల్లరామారం ఏవో అక్షర,జి దయాకర్,రైతులు మల్లయ్య, వెంకన్న,లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మట్టపల్లి గోశాలకు పశుగ్రాసం అందజేత

గరిడేపల్లి,జనవరి 09,(ప్రజా జ్యోతి):
మఠంపల్లి మండలం మట్టపల్లి దేవస్థానంలోని పశువులకు పశుగ్రాసం లేక ఆకలితో అలమటిస్తున్న విషయం తెలుసుకొని గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామ రైతులు



కోడి మల్లయ్య, నందిపాటి మధు ప్రతి సంవత్సరం ఒక ట్రక్కు గడ్డి అందజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పొనుగోడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటికం వేణు,కోడి మల్లయ్య,సుందరి వెంకన్న, నందిపాటి మధు,యల్లవుల నాగరాజు,శంబయ,శీలం భాస్కర్,బల్త్ శ్రీను,విజయ్, శేఖర్,సైదా రావు,నందిపాటి భాస్కర్ తది తరులు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

### – సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతి

భూదాన్ పోచంపల్లి, జనవరి 09 (ప్రజాజ్యోతి)
మండలంలోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో పోచంపల్లి ఎంపీడీవో భాస్కర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల నుండి ఆరు





నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని కార్మికులకు వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మల్టీపర్పస్ పేరు విధానంతో కార్మికులకు 8500 ఇచ్చి పరిశ్రమను ప్రభుత్వం దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించి వారికి కనీస వేతనాలతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు బాబు స్వామి శంకర్ సలీం జయమ్మ శారద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం..ప్రాణాంతకం

### రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి
### సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, ఎస్సై క్రాంతి కుమార్

తుంగతుర్తి, జనవరి 9, (ప్రజా జ్యోతి)
అతివేగంతో వాహనాలు నడిపి ప్రాణాలు తీసుకోవద్దని,రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీను నాయక్, ఎస్సై





క్రాంతి కుమార్ సూచించారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్లో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రజా జ్యోతి తెలుగు దినపత్రికతో మాట్లాడారు. వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, తద్వారా వారి కుటుంబాలు అనాథలుగా మిగులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ వినియోగించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి సంబంధించిన తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయ్యోద్దని, జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని కోరుతూ,మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపారు.ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. యువత మత్తు పదార్థాలు దూరంగా ఉండి , భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలన్నారు.

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా రెండోసారి సురగొని శేఖర్ గౌడ్ ఎన్నిక



చిన్నకోదూర్, జనవరి 9 (ప్రజా జ్యోతి): మండల పరిధి చంద్లాపూర్ గ్రామానికి చెందిన సురగోని శేఖర్ గౌడ్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా రెండవసారి ఎన్నిక అయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో భారత జనతా పార్టీని ముందుకు మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. నన్ను రెండోసారి మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఎంపీ రఘునాథన్ రావు, జిల్లా అధ్యక్షులు గంగడి మోహన్ రెడ్డి, భారతీయ పార్టీ మండల నాయకులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## బిజెపి దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడిగా శ్రీకాంత్ యాదవ్



దుబ్బాక,ప్రజాజ్యోతి: భారతీయ జనతా పార్టీ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడిగా దొరగొల్ల శ్రీకాంత్ యాదవ్ ను నియమిస్తూ బిజెపి సిద్ధిపేట జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ సారంగుల అమర్నాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో నన్ను దుబ్బాక మున్సిపల్ అధ్యక్షునిగా నియమించినందుకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ కు ధన్యవాదాలు అని తెలిపారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, దుబ్బాక మున్సిపల్ పై బిజెపి జెండా ఎగిరే వరకు కృషి చేస్తానని అన్నారు.

## అధ్యక్ష పదవికి పోటాపోటీ

### - గుర్రం వర్సెస్ దాసరి - ఈ నెల 11కు వాయిదా

జగదేవపూర్:09జనవరి(ప్రజాజ్యోతి)

సిద్దిపేట జిల్లాలో అన్ని మండలాల బిజెపి అధ్యక్షుడి పదవులను గురువారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్ నాథ్ ఆధ్వర్యంలో ప్రకటించారు . కాగా జగదేవపూర్ మండల అధ్యక్షుడిగా ఇద్దరి మధ్య తీవ్ర పోటీ నెలకొనగా ఈ నెల 11 కు వాయిదా వేశారు. ఇంతకు ముందు మండల అధ్యక్షుడు దాసరి ఐలయ్య రెండోసారి తమకే కావాలని పట్టుబట్టగా, గతేడాది అధ్యక్ష పదవి ఆశించి అదిష్టానం అదేశాల మేరకు తప్పుకున్నానని ఈ సారి తమకే కేటాయించాలని మునిగడప గ్రామానికి చెందిన సీనియర్ యువ నేత గుర్రం శ్రీధర్ పట్టుబట్టారు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అధ్యక్షుడు పదవికి వయస్సు పరిమితం పెట్టడం వల్ల పదవి ఆశించిన సీనియర్ నేతలు బుద్ద మహేందర్ గుప్త, శ్రీనివాస్ రెడ్డి, గర్నెపల్లి కృష్ణమూర్తిలు తప్పుకున్నారు. యువకులకే అవకాశం ఇస్తామన్నా అదిష్టానం అదేశాల మేరకు ఐలయ్య, శ్రీధర్ లు అధ్యక్ష పదవికి పోటి పడుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు దాసరి ఐలయ్యకు బిజెపి జిల్లా నేత మద్దతు ఉండగా, గుర్రం శ్రీధర్ కు ఓ సీనియర్ రాష్ట్ర నేత, మండలానికి చెందిన యువ నాయకులు, సీనియర్ నాయకులు మద్దతు ఉన్నట్లు తెలుస్తుంది. గజ్వేల్ నియోజకవర్గంలో జగదేవపూర్ తో పాటు వర్గల్, ములుగు మండలాల బిజెపి అధ్యక్షుడి ప్రకటన వాయిదా వేశారు. జగదేవపూర్ మండల అధ్యక్షుడిగా ఆశిస్తున్న శ్రీధర్ ఎంపి రఘునందన్ రావును గురువారం కలిసినట్లు తెలిసింది. ఏదీ ఏమైనా ఈ నెల 11 వరకు వేచిచూడాలి మరి.

## శ్రీశ్రీ యతివర భావానంద భారతి స్వామి 164 వ గురుపుజోత్సవం

మర్కూక్ జనవరి 09(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం బానందపూర్ గ్రామంలో పాండురంగ ఆశ్రమంలో గురువారం రోజున శ్రీశ్రీ యతివర భావానంద భారతి భగవత్ పాదుల వారిచే పుష్య శుద్ధ దశమి రోజున పాండురంగ ఆశ్రమం




స్థాపించబడింది. స్వామి వారి 164వ గురుపూజోత్సవం ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం పల్లకి సేవ, క్షేత్ర ప్రదక్షిణంతో ఉత్సవాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తుల విట్టల నామస్మరణలతో ఆశ్రమం మార్మోగింది. గురుపాదుకా పూజలో భాగంగా పంచసూక్తములు నమక చమకాలతో స్వామివారి పాదుకలు, పలాభిషేకం సమాధికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తీసుకొచ్చిన 56 రకాల మధుర పదార్థాలు (స్వీట్స్) తో స్వామివారికి చెప్పన్ భోగ్ నివేదన వైభవంగా నిర్వహించారు. స్వామివారు మర్కుక్ నుండి భవనందాపూర్ వచ్చిన సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన ఉయ్యాలలో భక్తులందరూ జోపాటు లాలి పాటలు చదువుతూ చేపట్టిన డోలోత్సవంలో ఆకట్టుకుంది. అనంతరం తీర్థప్రసాదాల స్వీకరించిన భక్తులకు నిర్వాహకులు భోజన ప్రసాదాన్ని అందజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

మర్కూక్ జనవరి 09(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో గురువారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన లెంకల కిష్టవ్వ కు 37500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్.



# చలికాలం.. పశువులు ఫైలం.. పశువైద్య అధికారి శ్వేత

జగదేవపూర్:09జనవరి(ప్రజాజ్యోతి)

చలి మనిషులకే కాదు..పశువులకు సైతం





ఇబ్బందిగా మారుతుంది. ఈ కాలంలో గాలికుంటు, గొంతువాపు వంటి వ్యాధులు సోకుతుంటాయి. ముఖ్యంగా గొంతువాపు, న్యూమోనియా సోకిన పశువులకు వెంటనే వైద్యం అందించకపోతే మృత్యువాత పడే అవకాశం ఉంటుందని మండల పశువైద్య అధికారి శ్వేత తెలిపారు.

గాలికుంటు....

పికోర్నా వైరస్ తో ఈ వ్యాధి సోకుతుంది. దీంతో రోగనిరోధక శక్తి తక్కువ ఉన్న పశువులు తీవ్ర అనారోగ్యం బారిన పడుతాయి. వ్యాధి సోకిన పశువు నోరు , నోటి చిగుళ్లు, నాలుక గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి పగిలి పుండులా మారతాయి. పశువులకు 105, 106 డిగ్రీల జ్వరం ఉంటుంది. నోటి నుండి తీగల మాదిరిగా సొంగకారడం, మేత



తినడానికి ఇబ్బందులు పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి సోకిన పశువులను మొదట మంద నుండి వేరు చేయాలి. పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో పుండ్లు ఏర్పడిన ప్రదేశాన్ని శుభ్రంగా కడగాలి. నోట్లో ఉన్న పుండ్లకు బోరోగ్లిజరిన్ పేస్ట్ అంటించాలి. కాళ్ల మధ్య పుండ్లకు జింక్ ఆక్సైడ్ పూయాలి. బలహీనంగా ఉన్న పశువులకు గ్లూకోజ్ అందించాలి.

న్యూమోనియా...

ఈ వ్యాధి దూడలో అధికంగా సంక్రమిస్తుంది. షెడ్డులో అధికంగా తేమ ఉండటం, రాత్రి లేగ దూడలను బయట కట్టేయడం , చలిగాలులు బారిన పడటంతో న్యూమోనియా సోకుతుంది. జ్వరం, అజీర్ణం, ముక్కు నుండి నీరు కారడం, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. పాడి రైతులు పాకలో తేమశాతం లేకుండా చూసుకోవాలి. ఈదురుగాలు, చలి లేకుండా రక్షణ ఏర్పాట్లు చేయాలి. దూడ పుట్టిన అరగంట లోపు ముర్రుపాలు తాగించాలి. యాంటిబయోటిక్ , యాండిహిస్టమిన్, సూదులు వేయించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

గొంతువాపు..

ఈ వ్యాధి నల్లజాతి పశువులకు ఎక్కువగా సోకుతుంది. గొంతు వద్ద ఉబ్బడంతో పశువులకు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందిగా ఉంటుంది. నెమరు తక్కువగా వేయడం, కడుపు ఉబ్బడం కనిపిస్తుంది. వాటి ఉష్ణోగ్రత పెరిగినప్పుడు నోటి నుండి నురగ ధారలా పడుతుంది. జబ్బల వద్ద మసాజ్ చేస్తే ఒక రకమైన శబ్దం వస్తుంది. సరైన వైద్యం అందించకపోతే ప్రాణాలకే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

## గురుకుల ప్రవేశ పరిక్షకు దరఖాస్తుల అహ్వానం: ప్రిన్సిపాల్ సత్యకుమారి

కొల్చారం మెదక్ (ప్రజాజ్యోతి )

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేత నిర్వహింపబడుతున్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహా జ్యోతిరావు పూలే వెనుబడిన తరగతుల సంక్షేమ మరియు సాధారణ గురుకుల పాఠశాలల్లో 2025-26 సంవత్సరానికి వివిధ తరగతులలో ప్రవేశించడానికే ప్రవేశానికి ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష టిజిసెట్-2025 కు ఆన్లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మెదక్ జిల్లా కొల్చారం జోన్ -3. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం/ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి . సత్యకుమారి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4వ, 5వ, 6వ, 7వ, కోసం , 6 వ నుంచి 9వ తరగతి బ్యాక్ల్ ఖాళీలలో మిగిలిన సీట్లలో) ప్రవేశానికి దరఖాస్తులు. ఆహ్వానించబడ్డాయి, ప్రత్యేక పాఠశాలల్లో కో తరగతి, అంటే సైనిక్ స్కూల్ రుక్మాపూర్, మరియు ఫైన్ ఆర్ట్స్ స్కూల్, మల్కాజ్ గిరి (%జూజురి%లతో, 960708 %జుజజూ, ౹జుూఔ=ూ/×జ జూూఖీ=ూూ (జశీ-జు౹), ౹+ూఔ=ూ/×జ% గాలి బొడ్డి (ఈ) మరియు కో తరగతిలో అంటే %ఐజూఔ=ూ/జీజ 2220 (డీ). 20000 ౹జుఔ=ూ/జీజ ౕూ=(+%) మొత్తము %ళీ6430%



రెసిడెన్సియల్ పాఠశాలల కొరకు యస్,సి, యస్.టి, బి.సి. ఆర్థికంగా వెనుకబడిన (ఇ.డబ్ల్యు.యస్) విద్యార్థినీ, విద్యార్యలు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడాకి అర్హులు అని తెలిపారు. తల్లిదండ్రుల వార్షికాదాయం పట్టణాలలో రెండు లక్షలు (2,00,000) మరియు గ్రామీణ ప్రాంతాలలో లక్షాయాభై వేల రూపాలయల (1,50,000) లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు అంతర్జాలంలో క్రింది వెబ్ సైట్ ల ద్వారా రూ.100/- మాత్రమే చెల్లించి అంతర్జాలం ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.
ప్రవేశపరీక్షలో కనబర్చిన ప్రతిభ మరియు విద్యార్థులు ఎంపిక చేసుకున్న పాఠశాలల ప్రాధాన్యత ప్రకారం ప్రవేశాలు కల్పించాబడుతాయని తెలిపారు. ఎంపిక అయి విద్యార్థులకు ఆంగ్లమాధ్యమంలో విద్యాబోధనతో పాటు ఉచితభోధన వసతి సదుపాయాలు కల్పించబడతాయి. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు ప్రాస్పెక్టర్ల కొరకు పై వెబ్ సైట్లను సంప్రదించవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించుకోరటానికి చివరితేది: 01-02-2015, పరీక్ష తేది 23-02-2025 అని ప్రిన్సిపాల్ వి సత్యకుమారి తెలిపారు.

# మెనూ ను అమలు చేయాలి

### విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి ) 09 జనవరి,

విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు



తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ పాపన్నపేట మండలం చికోడు జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు షెడ్యూల కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ముందుగా విద్యార్థుల భోజనశాలను, స్టోర్ రూమ్ను పరిశీలించారు. మెనూ అమలు తీరును హై స్కూల్ ప్రధానోపాధ్యాయు లను అడిగితెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో కలెక్టర్ టీచర్ గా మారి పాఠాలు బోధించి ప్రశ్నలతో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, అందులో భాగంగానే మెనూ సమర్థవంతంగా అమలు చేసున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చీకోడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వైభవంగా స్వామి పాద పూజ

### దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత

### రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి

కొల్చారం ప్రజాజ్యోతి : దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని రంగంపేట్ ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి భక్తులకు సూచించారు. గురువారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో స్వామి శిష్యుడు జూలకంటి



సంగమేశ్వర్ భక్తి భావంతో అయన స్వగృహంలో ఉదయాన్నే గ్రామ పురోహితులు కొలాచల శ్రీనివాస్ శర్మ వేదమంత్రముల మధ్య సత్యనారాయణ స్వామి వ్రతం ,శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి పాదపూజ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం పాదపూజ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీమాధవానంద సరస్వతి స్వామి వారు భక్తులనుద్దేషించి మాట్లాడుతూ కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద పదం పాదం లేదా పాదాలను సూచిస్తుంది. మనం గౌరవించే వ్యక్తిని పాద పూజ అంటారు. సదాశివుడు శ్రీ గురుగీతగా పిలవబడే ఆగమంలో దేవికి "ధ్యానంల గురోమృతి పూజిమ్ల గురో పద మంత్ర మాల గురోర్వ్య ముక్తింల గురో కృపా" అని వెల్లడిస్తుంది.ఆరాధన యొక్క ప్రారంభ మూలం గురుపాదం, గురువు యొక్క పాదాలు మరియు మంత్రానికి మూలం గురు వాక్యం, గురువాక్యం. గురు మూర్తి, గురువు యొక్క మూర్తీభవించిన రూపం, ధ్యానం (ధ్యానం) యొక్క మూలం మరియు సారాంశం. గురుకృపా, గురువు యొక్క దయ మరియు కరుణ



స్వాతంత్ర్యానికి ప్రారంభ కారణం కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద పదం పాదం లేదా పాదాలను సూచిస్తుందని అన్నారు. కార్యక్రమంలో అశేష భక్తజనంతో పాటు డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్,దేవన్నగారి శేఖర్,వడ్ల ప్రభాకర్, వెంకట్ గౌడ్ ( గజినీ ), గౌరీశంకర్,జులకంటి నాగేందర్, ముత్యం ప్రవీణ్ కుమార్, కరెంట్ రాజా గౌడ్, నెల్లికిష్టయ్య చౌరిగారి చిన్న రాములు, శ్రీహరి గౌడ్, గజిని వెంకట్ గౌడ్, రామకృష్ణ గౌడ్, గంగసాని మహేశ్వర్ రెడ్డి, అశోక్ గౌడ్, బొజ్జ వెంకటరమణ, ర్యాగళ్ల ఆనంద్, నాగరాజ్, జూలకంటి సంగమేశ్వర్, దశరథ,పాండురంగ చారి,ప్రకాశం పంతులు,ముత్యం శ్రీనివాస్,చెన్నయ్య, అశోక్,తమ్మలి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మీడియా పాత్ర కీలకమైనది

### మండల తహసీల్దార్ అరిఫా
### మర్కుక్ మండల ఎస్ఐ ఓ.దామోదర్
### మండల మాజీ జెడ్పీటిసి మంగమ్మ

మర్కూక్ జనవరి 09(ప్రజాజ్యోతి ):

మర్కుక్ మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ అరిఫా,ఎస్ఐ ఓ.దామోదర్,మండల మాజీ జెడ్పీటిసి మంగమ్మ రామచంద్రం,మండల ఎంపీడీవో అబ్జాలుద్దీన్,మండల పిఆర్టియు అధ్యక్షులు శ్రీనివాస్ రావ్ లు



కలసి తెలంగాణ కెరటం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజా సమస్యల పట్ల అనునిత్యం పోరాటాలు చేస్తూ,ప్రజా సమస్యలు వెలికి తీసి వార్తల ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చూస్తారని వారు కొనియాడారు.ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లడంలో దినపత్రికలు కీలక పాత్ర వహిస్తాయని వాక్యానించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ గిరి,తదితర అధికారులు పాల్గొన్నారు.

## సాయిరెడ్డి పోశంరెడ్డి దశదినకర్మలో పాల్గొన్న పలువురు నాయకులు

మర్కూక్ జనవరి 06(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో గురువారం రోజు సాయిరెడ్డి



పోశంరెడ్డి ద్వాదశ దినకర్మ వారి స్వగృహంలో వారి కుమారులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,సాయిరెడ్డి రాంరెడ్డి,సాయి రెడ్డి శంకర్ రెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి,మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగిడి మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,సాయి రెడ్డి పోశంరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.వారితోపాటు ముఖ్య నాయకులు,ఆయా మండలాల జడ్పిటిసిలు,ఎంపీపీలు,ఆయా గ్రామాల మండల అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు,మాజీ ఎంపిటీసీలు,మాజీ సర్పంచులు,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సాపూర్ ఆర్టీసీ డిపోలో.. అగ్ని ప్రమాదం

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

ఆర్టీసీ డిపోలో అగ్నిప్రమాదం జరిగిన సంఘటన నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.అగ్ని ప్రమాదంలో పలు వాహనాలు దగ్ధమయ్యాయి.ఎస్టిఐ డిపో ఇంచార్జ్ లక్ష్మణ్,సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆర్టీవో వాహన తనిఖీల్లో పలు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేని,మరియు వాహనాల గడువు పరిమితి ముగిసిన వాహనాలను మెదక్ ఆర్టీవో గత ఏడాది క్రితం సీజ్ చేసిన వాహనాలని నర్సాపూర్ డిపోలో నిలిపివేశారు.రోజులాగే సిబ్బంది ఆయా పనుల్లో నిమగ్నమై పనిచేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన సిబ్బంది అప్రమత్తమయ్యారు.వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు.ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఒక కారు,ఆటోలు పాక్షికంగా దగ్ధమయ్యాయని తెలిపారు.



## మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

-16 మంది మైనర్లు వాహన యజమానుల పైన కేసు నమోదు

-వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్

తాండూర్ జనవరి9 ప్రజా జ్యోతి :- 18 ఏళ్ల లోపు వయసు కలిగిన మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డిల ఆదేశాల మేరకు గురువారం రోజు తాండూర్ పట్టణంలోని వివిధ జూనియర్ కళాశాలలు, పాఠశాలల వద్ద పోలీసులు






ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీ చేయడంతో 18 ఏండ్ల లోపు వయసు కలిగిన (మైనర్లు ) ద్విచక్ర వాహనాలు నడిపినట్లు గుర్తించిన పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకొని మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులతో పాటు మైనర్ల పైన కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ వెహికిల్ యాక్టివ్ 1988 ప్రకారం 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరికి కూడా డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిదంగా మైనర్లకు తమ వాహనాలను ఇచ్చేందుకు యజమానులు కూడా వెనకడుగు వేసే విధంగా చర్యలు ఉంటాయన్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాండూరు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. 18 ఏండ్ల లోపు ఉన్న 16 మంది మైనర్లతోపాటు వారికి వాహనాలను నడపడానికి ఇచ్చిన వాహన యజమానుల పైన ఎంవీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరుగుతుందన్నారు. ఇకముందు కూడా మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలు నడిపిన వ్యక్తితో పాటు యజమాని పైన కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 09 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చౌడాపూర్ మండల శాఖ 2025



క్యాలెండర్ ను చౌడాపూర్ మండల విద్యాధికారి రామచందర్ తహసిల్దార్ ప్రభులు చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరణను మండల అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి పి యు ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు మల్లయ్య,డిప్యూటీ తహసిల్దార్ వెంకటాచారి,ఆర్ఐ లింగప్ప,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు పరిగి అశోక్,టి పి యు ఎస్ మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చౌడాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా బి.శ్రీనివాస్ ఎన్నిక

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 09 : వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా పరిధిలోని వివిధ మండలాలకు నూతన మండల అధ్యక్షులుగా గ్రామాలలోని కమిటీల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టి కమిటీ సభ్యుల అభిప్రాయం మేరకు మండల అధ్యక్షులను నియమించడం జరిగింది. చౌడాపూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా అందరి



అభిప్రాయం మేరకు బ్యాగారి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బందయ్యా మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో అధ్యక్షుడికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్ రామాంజనేయులు సీనియర్ నాయకులు జనార్దన్,మాసయ్య, వెంకటేశం,నర్సింలు,బాలరాజ్, బ్రహ్మం,రమేష్,మోహన్, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## కిండర్ లా స్కూల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

పరిగి, జనవరి 09 (ప్రజాజ్యోతి):

విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ జీవనశైలిని అలవర్చుకోవాలని కిండర్ లా ప్రిన్సిపల్ బాబా అర్చన సూచించారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఉమ్మెంతాంల్ గ్రామంలోని కిండర్ లా స్కూల్ లో సంక్రాంతి పండుగ లో భాగంగా గురువారం విద్యార్థులు,



బోధన, బోధనేతర సిబ్బందికి రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలంకరణ లో వచ్చి ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాబా అర్చన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు దేశ, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో పాటు వారిలో ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు నిర్వహించామన్నారు. అనంతరం విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాగరత్నమ్మ, జయశ్రీ, అనిత, రేఖ, కలావతి, ప్రత్యూష పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించిన తాహశీల్దార్ వెంకటేష్

బషీరాబాద్ జనవరి 09 ప్రజాజ్యోతి

టీఎస్ యుటిఎఫ బషీరాబాద్ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు మండల కార్యవర్గం ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని గురువారం రోజు జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ నందు మండల తహసిల్దార్ వెంకటేష్ సహకారం సంఘం ఉపాధ్యక్షుడు అజయ్ ప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి.నాగరాజు, మండల యుటిఎఫ్ అధ్యక్షుడు ఎస్ రవికుమార్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంలో మండల తాహశీల్దారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ పిల్లలకు నేర్పేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుడే సమాజం నిర్మాత అని సమ సమాజానికి ఉపాధ్యాయులు అవసరం ఎంతో అవసరం అని అన్నారు. బషీరాబాద్ మండల యుటిఎఫ్ అధ్యక్షుడు ఎస్.రవికుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాల నుండి హై స్కూల్ విద్యార్థుల వరకు మంచి విద్యను అందించడానికి ఉపాధ్యాయులందరం కలిసికట్టుగా పనిచేసి మంచి విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు మల్లికార్జున్, గోపాల్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు ,జిల్లా ఉపాధ్యక్షులు జమున , మండల ఉపాధ్యక్షులు జగదీష్,



కోశాధికారి వెంకటయ్య, , ప్రకాశ్ , శేషగిరి మండల కార్యవర్గ సభ్యులు, బషీరాబాద్ హైస్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్లో అధికారులతో కలెక్టర్ సమీక్ష.

సంగారెడ్డి ,జనవరి 09 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-

జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్రాంతి వల్లూరు






అధ్యక్షతన జనవరి 26, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ల తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు . గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన వేదికను తగిన శ్రద్ధతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవానికి అనువుగా జరిగే పరేడ్ ప్రదర్శనకు అన్ని శాఖల నుంచి సమన్వయం చేసుకొని వేడుకలలో ఇలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో సురక్షితమైన వాతావరణం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. పోలీసు శాఖ, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్,జాతీయ భావాలు, దేశభక్తి గేయలతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద శుభ్రత పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వేదిక వద్దకు వచ్చే మార్గాలను పరిశుభ్రంగా ఉంచడం ,తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి పనులపై దృష్టి పెట్టాలన్నారు. దేశభక్తి గేయలతోవిద్యార్థులు, యువతతో సాంస్కృతిక ప్రదర్శనల ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను తెలిపే శకటాల ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ విద్యాసంస్థల నుంచి మంచి ప్రదర్శనల్ని ఎంపిక చేయడం, అవార్డుల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాజకీయ ప్రముఖులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సంఘ సేవకులను ఆహ్వానించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తన పనిని సమయానికి పూర్తి చేసి, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ ఓ పద్మజ రాణి , పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భూ పోరాట గడ్డపై ఘనంగా అందోజు జన్మదిన వేడుకలు

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 09(ప్రజా జ్యోతి)

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి పుట్టినరోజు



వేడుకలు అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ త్రీ భూ పోరాట గడ్డపై నిరుపేదల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. అందోజు రవీంద్ర చారి పుట్టినరోజు సందర్భంగా ఉచిత కంటి పరీక్షలు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయగా,భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలందరూ మెడికల్ క్యాంపుకు విచ్చేసి ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు ఉచితంగా కంటి అద్దాలు మందులను అందజేశారు.ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ నిరుపేదల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆనందంగా ఉందన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేసేందుకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి వేలాది మందికి గూడు కల్పించిన ఘనత అందోజు రవీంద్ర చారి కే దక్కుతుందన్నారు.ఎన్ని అడ్డంకులు ఆటంకాలు బెదిరింపులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముత్యాల యాదిరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ కేకు తినిపించి అందోజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజల శ్రేయస్సు తన శ్రేయస్సు గా భావించి నిరుపేదలకు అండదండగా ఉంటూ భూ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న నిరుపేదల పాలిటీ పెన్నిధి కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అంటూ నిరుపేదలు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా నాయకులు అజ్మీర్ హరి సింగ్ నాయక్, దాసరి ప్రసాద్, కేతరాజు నరసింహ, సైదులు ముదిరాజ్, మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, కాటి అరుణ, సుభద్ర, దేవమ్మ, సుజాత, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి శోభ... నేడు వైకుంఠ ఏకాదశి

ఉత్తర ద్వార దర్శనం... మోక్షదాయకం

ఉద్దెమర్రిలో ముస్తాబైన శ్రీ విష్ణు శివాలయం

శామీర్ పేట్, జనవరి 09,(ప్రజాజ్యోతి)

హిందువుల అత్యంత పవిత్రంగా జరుపుకొనే పండుగల్లో వైకుంఠ



ఏకాదశమిని ప్రముఖంగా పేర్కొనవచ్చు. హిందూ క్యాలెండర్ ప్రకారం చైత్రమాసంతో మొదలుకొని ఫాల్గుణ మాసం వరకు ఏటా 24 ఏకాదశిలు వస్తుంటాయి. అందులో సూర్యగ్రమనం ప్రకారం ధనుర్మాసంలో శుక్లపక్షమి ఏకాదశి అని, పుత్రత ఏకాదశి అని పిలుస్తారు. శ్రీహరికి ఇష్టమైన ప్రదేశం వైకుంఠం. ఇష్టమైన తిథి ఏకాదశి. అలాంటి ఏకాదశుల్లో అత్యంత ప్రాధాన్యమున్నదే వైకుంఠ ఏకాదశి. స్వర్గధామం, ముక్కోటి ఏకాదశి అని పిలిచే ఈ ఏకాదశిని వైష్ణవ ఆలయాల్లో అత్యంత వైభవంగా జరుపుతారు. నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో శ్రీ విష్ణు శివాలయం (అక్కన్న మాదన్న) వైకుంఠ ఏకాదశి వేడుకలకు ముస్తాబైయింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉదయం 2గంటల నుంచే ఆలయంలో శ్రీనివాసుడికి ప్రత్యేక పూజలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 5గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లను వైభవంగా జరుపుతున్నట్లు ఆలయ పూజారి ధర్మకర్త గ్రామ పురోహితులు త్రిగుల్ల వెంకటేశ్వర శర్మగారు ఉద్దెమర్రి అక్కన్న మాదన్న దేవాలయ,శ్రీ విష్ణు శివాలయం కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ, కమిటీ సభ్యులు తెలిపారు.

### ఉత్తర ద్వార దర్శనం.. మోక్షదాయకం

మహావిష్ణువుకు ప్రీతికరమైన ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వారంలో విష్ణువును దర్శించుకోవడం మోక్షదాయకమని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున వైకుంఠ సప్తద్వారాలు తెరుచుకొని ఉంటాయని, వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారాన్నే వైకుంఠ ద్వారంగా భావించి వేకువజాము నుంచే స్వామి వారి దర్శనార్థం భక్తులు నిరీక్షిస్తారు. ఇదే రోజున మహా విష్ణువు గరుడ వాహనారుడై ముక్కోటి దేవతలతో కలిసి భువికి దిగివచ్చి దర్శనమిస్తాడని భక్తుల విశ్వాస నమ్మకం. ఈరోజు సూర్యోదయానికి ముందే స్నాన, సంధ్యాధులు పూర్తి చేసుకొని దేవాలయానికి వెళ్లి ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే ఆ పరమాత్మ అనుగ్రహం సంపూర్ణంగా లభిస్తుందని, ముక్కోటి దేవతలు ఆశీర్వదిస్తారని భక్తుల విశ్వాసం.

### ఉత్తర ద్వార దర్శనం చేసుకోవాలి

వైకుంఠ ఏకాదశి రోజున భక్తులు కలియుగదైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకోవాలి. దీని ద్వారా భక్తులకు సుఖ సంతోషాలు, ఐష్టైశ్వర్యాలు కలుగుతాయి. కుటుంబంలో భక్తుడికి ఏ పరమైనటువంటి అవసరం ఉంటుందో ఆ భగవంతుడు అనుగ్రహాన్ని అందజేస్తారు పితృదేవతలకు స్వర్గలోక ప్రాప్తి లభిస్తుంది. ఈరోజున ఉపవాసం, జాగరణ చేయాలి. బియ్యంతో చేసిన ఆహారాన్ని తీసుకోకూడదు.



పిండితో చేసిన వంటకాలను భోజనం చేయాలి. నారాయణ నామస్మరణ చేసుకోవడం శుభప్రదం. భక్తులందరూ వైష్ణవాలయంలో గడిపితే శుభప్రదంగా ఉంటుంది.

## అనుమతులు ఉంటే అడ్డగించం

-అక్రమమైతే చట్టపరమైన చర్యలు తప్పవు

-కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి

తాండూర్ జనవరి 9 ప్రజా జ్యోతి:-



ప్రభుత్వ అనుమతులు పొంది అభివృద్ధి పనుల కోసం ఇసుకను తరలించాలని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి సూచించారు. తాండూరు మండలం వీర్శెట్టిపల్లి,గోనూరు మధ్యన గల కాగ్న నదిలో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులతో ఆ ప్రదేశాన్ని పరిశీలించి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించకుండా నిఘా పెట్టేందుకు కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అనుమతులు పొంది అభివృద్ధి పనులకు ఇసుక తరలించాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలించేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## తపస్ (టిపియుఎస్) మండల శాఖల క్యాలెండర్ ఆవిష్కరణ

పరిగి, జనవరి 09 (ప్రజాజ్యోతి):

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ (టిపియుఎస్) పరిగి, దోమ మండల శాఖల క్యాలెండర్ 2025 ను మండల విద్యాధికారులు గోపాల్, వెంకట్, అలాగే టిపియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బహదూర్, రాష్ట్ర బాధ్యులు జాక వెంకటేశం చేతుల



మీదుగ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిగి దోమ మండలాల అధ్యక్షులు మధుసూదన్, రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శులు సాయిబాబా తోపాటు నరేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు బుచ్చిలింగం, చంద్రమౌళి రమేష్, లక్ష్మణ్, గోపాల్, శ్రీనివాస్, రెండు మండలాల టిపియుఎస్ సంఘ బాధ్యులు రాజశేఖర్, ప్రసాద్, కృష్ణ రాకేష్ రాంబాబు జె శ్రీనివాస్ ప్రవీణ్, పృథ్వీ మోహన్, నవీన్, అశోక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడుగా జగన్ ముదిరాజ్ ఎన్నిక

బషీరాబాద్ జనవరి 9 ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో పలు మండలాల నూతన బిజెపి మండల అధ్యక్షులను గ్రామాలలోని కమిటీల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టి మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకు మండల అధ్యక్షులను నియమించడం





జరిగింది. బషీరాబాద్ మండల బిజెపి అధ్యక్షుడిని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెరాల చంద్రశేఖర్ జి, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు యు రమేష్ కుమార్ ఆధ్వర్యంలోజగన్ ముదిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగన్ ముదిరాజును యు రమేష్ కుమార్ ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంలో జగన్ ముదిరాజ్ మాట్లాడుతూ బషీరాబాద్ మండల బిజెపి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కార్యవర్గానికి, జిల్లా కార్యవర్గానికి, మండల కార్యవర్గానికి, బిజెపి కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. మండలంలో బిజెపి కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చినా నా శాయశక్తులుగా ప్రతి కార్యకర్తకు వెన్నంటూ ఉంటానని పేర్కొన్నారు. నాపై నమ్మకంతో అధిష్టానం పదవి కట్టబెట్టినందుకు పార్టీ ప్రతిష్టతకు పనిచేస్తానని అన్నారు.

## బిజెపి అధ్యక్షునిగా గంగాని శ్రీను

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

హయత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా సీనియర్ నాయకులు గంగాని శ్రీను ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి బిజెపి కార్యాలయంలో నియామక పత్రం గంగాని శ్రీను కి అందజేశారు. ఈ సందర్భంగా గంగాని శ్రీను మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి, తనను ఎన్నుకున్న డివిజన్ బూత్ అధ్యక్షులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో భారతీయ జనతా పార్టీని హయత్ నగర్ డివిజన్లో మరింత బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఎల్లప్పుడు డివిజన్ కార్యకర్తలకు అండగా నిలుస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ బండారి భాస్కర్, కన్వీనర్ కొత్త రవీందర్, డివిజన్ మాజీ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి గోవింద చారీ, నాయకులు గంగాని రాము, ఎర్ర శ్రీకాంత్, ఎర్ర శ్రీనివాస్, ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరగకుండా ఉండలి అంటే రోడ్డు భద్రతే మన బాధ్యత

జగిత్యాల,జనవరి 9,ప్రజా జ్యోతి:
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మా ప్రతినిది తో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ రహదారిపై ఉండే సూచనలు పాటిస్తే ప్రమాదాలను చాలా మట్టుకు అరికట్టవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకొని వాహనాలు నడిపితే ప్రమాదం జరగ కుండ ఉంటుంది అని తెలిపారు హెవీ వెహికల్ డ్రైవర్లు , ద్విచక్రవాహన దారులు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం తాగి నడపడం వల్లే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తుందన్నారు. అంతేకాదు డ్రైవర్లకు సైతం విశ్రాంతి ఖచ్చితంగా అవసరమన్నారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు, బీపీ, షుగర్ వంటి చెకప్ చేయించుకుంటే మంచిదన్నారు. కొంత మంది తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్న ఆతృతతో పరిమితికి మించి ఆటోలో ప్రయాణించడం అదికూడా ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ఎలాంటి వాహనాలైనా హెవీ వహనాలకు స్టాండర్డ్ 3%ఎఎ% ఆవేరీ రిఫ్లెక్ట్ సైట్ రేడియం స్టిక్కర్లు ఒరిజినల్ కంపెనీ లవి వాహనాలకు వెనకభాగంలో రెడ్ రేడియం స్టిక్కర్, ముందు భాగం వైట్ రేడియం స్టిక్టర్‌తో పాటు ఆ వాహనానికి సంబంధించిన రికార్డులతో పాటు వాహనం కండీషన్‌లో ఉందా లేదా అన్నది చూశాకే అనుమతి ఇస్తున్నామన్నారు. ఈ కాలంలో మైనర్ నుండి మేజర్ అయ్యాకనే వాహనాలు నడిపాలని సూచించారు ఈ రోజుల్లో ఇంట్లోని తల్లిదండ్రులు వారి వారి పిల్లలకు 18 సంవత్సరాలు నిండాకుండానే కాలేజ్ లకు వెళ్లాడాని ద్విచక్రవాహనంలు ఇస్తున్నారు ఇలా ఇవ్వడం మూలంగా ఏదయినా ప్రమాదం జరిగితే 199%హా% ఆక్ట్ ప్రకారం తల్లిదండ్రులకు వాహనదారులకు శిక్ష పడుతుంది అని తెలిపారు



ఇలా చిన్న పిల్లలకు వాహనాలు నడపడంనకు ఇవ్వడం మూలంగా లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని తెలిపారు అలాగే ప్రతి ఒక కాలేజీ ల వద్ద చాల ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేసి ఉంటున్నాయి ఇంటర్ కాలేజ్ లలో చదివే పిల్లలకు 18 సంవత్సలు కూడా వుండయి అలాంటివారు వారు వాహనాలపై కాలేజీ లకు వెళుతున్నారూ ప్రతి ఒక తల్లిదండ్రులు ఇలాంటి వాటి పై దృష్టి పెట్టాలి ఇలాంటి ప్రమాదాలు జరగకుండ ఉండాలి అంటే మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా ఉండాలని అలాగే కాలేజీ, పాఠశాలల యాజమాన్యం ఒక కంట కనిపెడుతూ ఉండాలని ఒక వేళా పిల్లలు వాహనాలపై వస్తే తల్లిదండ్రులకు తెలిపి వాటి వల్ల జరిగే ప్రమాదాలను వివరించి వాహనాలపై రాకుండా వెళ్లకుండా చూడాలని తల్లిదండ్రులకు తెలపాలని తెలియచేశారు ఒకవేళ మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగగా చాలా మంది మృత్యువాత పడ్డారని,చాలా మంది అంగవైకల్యం చెందారన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్

ప్రజా జ్యోతి: జగిత్యాల, రాయికల్ మండలం, అల్లిపూర్ గ్రామం జనవరి 9
ఈరోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతన




క్యాలెండర్ ను ఈరోజు సంఘ అధ్యక్షులు యాదవనేని రాజలింగం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగినది. ముఖ్య అతిథులుగా రాయికల్ %వీ=హా%. కయ్యం గారు. కే డి సి సి బ్యాంక్ రాయికల్ మేనేజర్ మార్కండేయ గారు. మండల వ్యవసాయ అధికారి రాయికల్ ముక్తేశ్వర్ గారు. చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ ఉప అధ్యక్షుడు బత్తుల మహాదేవయ్య పాలకవర్గ సభ్యులు. మిట్టపల్లి వెంకటేశ్వరరావు, ఏనుగు జితేందర్ రెడ్డి, పిడుగు రాజారెడ్డి, పల్లికొండ గంగాధర్, పిడుగు రాంరెడ్డి,దండవేణి బక్కయ్య, కట్ట చంద్ర కళ, నక్క గంగు, మరియు రైతులు మరియు సంఘం యొక్క సిబ్బంది పాల్గొన్నారు.

## చైనా మాంజాపై తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించండి

మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 9, ప్రజా జ్యోతి:
రాష్ట్రంలో చైనా మాంజా వలన గత సంవత్సరం జరిగిన కొన్ని సంఘటనల్లో ప్రాణ నష్టం జరిగింది దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం పిల్లలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఇంటికి వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చైనా





మంజ పై పేరెంట్స్ మీటింగులో అవగాహన కల్పించాలని, మాంజాతో జరిగే చెడు పరిమాణాలను వారికి వివరించాలని తెలంగాణలో ఉన్న స్కూలు కాలేజీల్లో విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరుతూ గురువారం మెట్ పల్లి డివిజన్ ఆర్డీవో శ్రీనివాస్ కి వినతి పత్రం అందించడం జరిగింది. అలాగే ఎంఈఓ ఏం.చంద్రశేఖర్ కి కూడా వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకులల రాష్ట్ర కమిటీ మెంబర్ గోరుమంతుల సురేందర్, మోర్తాటి శ్రీనివాస్, వెలుగు సదానందం, పుల్ల జగన్ గౌడ్, బొండ్ల రమేష్, డాకూరి వెంకటేష్, బోల్లి సాగర్. ఎస్సీ, ఎస్టీ, బీసీ, గురుకుల పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన నోడల్ అధికారి

మల్లాపూర్ జనవరి 09,ప్రజాజ్యోతి:
విద్యార్థులు చెడు అలవాట్లకు అలాగే మత్తు పదార్థాలకు బానిస కావద్దని,వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జగిత్యాల జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి బొప్పరాతి



నారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు అలాగే మత్తు పదార్థాలకు బానిస కావద్దని వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధించే విధంగా ఎక్కువగా శ్రమపడి వాటి ఫలితాలను సాధించి మీ తల్లిదండ్రులకు,ఊరికి,కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే రాబోయే వార్షిక పరీక్షలకు అందరూ సన్నద్ధమై ఉండాలని ఇష్టపడి కష్టపడాలని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. సమయాన్ని ఏమాత్రం వృధా చేయకుండా ప్రతి నిమిషం సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిచే టిఎస్ యూటీఫ్ క్యాలెండరు ఆవిష్కరణ

మల్లాపూర్ జనవరి 09,ప్రజాజ్యోతి:
టిఎస్ యూటీఫ్ క్యాలెండరు మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి రాఘవపేట కాంప్లెక్స్ పాఠశాలలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పేద విద్యార్థులకు విద్య ఫలాలు అందేలా చేయాలన్నారు. మండలాన్ని విద్యలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మండలంలో విద్యార్థులందరికి నాణ్యమైన విద్య అందించే భాద్యత ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బబ్బురి రాజేందర్, ఉత్కమ్ నిరంజన్ గౌడ్,ఉపాధ్యక్షుడు జరుపుల సుధాకర్,కోశాధికారి సిరిగాని గణేష్,ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ వేముల శ్రీనివాస్,రాజమల్లేష్, ఉదయ్ కుమార్,రాజా శేఖర్ బాద్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేడే వైకుంఠ ఏకాదశి..

## వైష్ణవ ఆలయాలలో ఉత్తరద్వార దర్శనం
## ముస్తాబైన సుందరగిరి శ్రీ వెంకటేశ్వర దేవస్థానం
## స్వామివారిని ఉత్తరద్వార దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

చిగురుమామిడి: జనవరి 9 (ప్రజా జ్యోతి):

**ఉత్తరద్వార దర్శనం ఎందుకు?**

వైకుంఠ ఏకాదశి వస్తోందనగానే ఉత్తర ద్వార దర్శనమే



గుర్తుకువస్తుంది. వైష్ణవాలయాలలో ప్రత్యేకించి ఏర్పాటు చేసే ఉత్తరద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుంటే మోక్షం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. అందుకనే ఆ రోజు తెల్లవారుజాము నుంచే ఉత్తరద్వార దర్శనం చేసుకునేందుకు ఉవ్విళ్లూరుతుంటారు. మనం ఇంతగా తపించిపోయే ఉత్తరద్వార దర్శనం ప్రత్యేకత ఏమిటీ...

**పౌరాణిక గాథ**

పాలసంద్రం మీద తేలియాడే విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు ముక్కోటి దేవతలంతా ఈ ఏకాదశి తిథినాడు వైకుంఠాన్ని చేరుకుంటారని ప్రతీతి. అందుకనే ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అన్న పేరు వచ్చింది. మూడు కోట్ల ఏకాదశులకూ సమానం కావడం చేతనే ఆ పేరు వచ్చిందన్న వాదనా లేకపోలేదు. వైకుంఠంలోని విష్ణుమూర్తి దర్శనమే ఈ ఏకాదశి నాడు ముఖ్యమైన ఘట్టం కాబట్టి దీనికి వైకుంఠ ఏకాదశి అన్న పేరూ ఉంది.
ఈరోజున మహావిష్ణువుని వైకుంఠద్వారం వద్ద దర్శించుకున్న మధుకైటభులనే రాక్షసులకి శాపవిమోచనం కలిగిందట. ఇక నుంచి ఎవరైతే ఆ వైకుంఠ ద్వారాన్ని పోలిన ఉత్తరద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకుంటారో, వారందరికీ కూడా తమలాగే మోక్షం కలగాలని ఆ మధుకైటభులు కోరుకోవడంతో... ఉత్తర ద్వార దర్శనానికి ప్రాసస్త్యం ఏర్పడిందంటారు. ఉత్తర ద్వార దర్శనం నాడు తనని దర్శించుకునే భక్తులను అనుగ్రహించుకునేందుకు ముక్కోటి దేవతలతో కలిసి విష్ణుమూర్తి భువికి చేరుకుంటారట.

**గాథ వెనుక తత్వం**

మనకి పై దిశగా ఉండే దిక్కుని ఉత్తరం అంటాము. అలా ఉత్తరం



దిక్కు అభివృద్ధిని, వికాసాన్నీ సూచిస్తుంది. బహుశా అందుకేనేమో పాతాళం వైపుకి సూచించే దక్షిణపు దిక్కుని మనం యమస్థానం అంటాము. మన శరీరంలోనూ జ్ఞానానికి నిలయమైన మెదడు ఉత్తరభాగంలో ఉంటుంది. ఆ జ్ఞానం సంపూర్ణంగా వికసించి, సిద్ధ స్థితిని చేరుకుంటేనే ఆ ఊర్ధ్వభాగంలో ఉన్న సహస్రార చక్రం వికసిస్తుందని అంటారు. అంటే ఆ హరి దర్శనం మనలోని అజ్ఞానాన్ని హరింపచేసి... శాశ్వతమైన శాంతినీ, సత్యమైన జ్ఞానాన్నీ ప్రసాదించమని ఆ విష్ణుమూర్తిని వేడుకోవడమే ఈ ఉత్తర ద్వార దర్శనం వెనుక ఉన్న ఆంతర్యం కావచ్చు. అందుకే ఈ రోజున ఉత్తరద్వార దర్శనం చేసుకునే భక్తులు కేవలం దీనిని ఒక ఆచారంగా కాకుండా... తమలోని భక్తినీ, జ్ఞానాన్నీ వికసింపచేయమనీ వేడుకుంటూ స్వామిని కొలుచుకోవాలి. ఇక ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకోలేని భక్తులు... తమ మనసులోనే ఆ వైకుంఠ మూర్తిని దర్శించుకుని తమలోని అజ్ఞానాంధకారం తొలగిపోయేలా దీవించమంటూ వేడుకోవాలి.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలి-డీఎస్పీ డి రఘు చందర్

ధర్మపురి (జనవరి 09)ప్రజా జ్యోతి :
గురువారం రోజున జగిత్యాల జిల్లా డీఎస్పీ డి రఘు చందర్ ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా







ధర్మపురి ఆలయంలో,పట్టణ పరిసర ప్రాంతాల్లో సందర్శిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతి భద్రతంగా ముక్కోటి ఏకాదశి జరుపుకోవాలని ఆలయ అధికారులు,పోలీస్ సిబ్బందితో కలిసి పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ రామ్ నర్సింహారెడ్డి,ధర్మపురి,సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్లు, పెగడపల్లి ఎస్ఐ, జగిత్యాల జిల్లా ఆర్ ఐ , ఆర్ యస్ ఐ లు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, జనవరి 9, ప్రజా జ్యోతి.
వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహా ని వారి కార్యాలయం లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. జగిత్యాల పట్టణములో మంజూరైన వైద్య కళాశాల భవన నిర్మాణాము పనులు నిలిచిపోయి వున్నవని ముఖ్యముగా వైద్య కళాశాల



భవనము నిర్మాణము నిలిచిపోవడం వల్ల ఇబ్బంధిగా వున్నదని మరియు వైద్య కళాశాల ప్రిన్సిపల్ పోస్ట్ ఖాళీగా వున్నది. అలాగే జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ పోస్ట్ కూడా ఖాళీగా వున్నదని అందువల్ల నిర్వహణ కష్టముగా ఉన్నదని వైద్య కళాశాల కు అనుబంధ 200 పడకల ఆసుపత్రి మంజూరీ కాలేదని దీనివలన వైద్య కళాశాల గుర్తింపుకు ఇబ్బంధిగా వుండగలదని కావున వైద్య కళాశాల భవనము తో పాటు అనుబంధ అసుపత్రి వెంటనే మంజూరీ చేయగలరని మరియు ఖాళీగా వున్న ప్రిన్సిపల్ జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ పోస్ట్ లు కూడ వెంటనే భర్తీ చేయగరని వినతి పత్రాన్ని అందజేయగా మంత్రి గారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

# బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను తనిఖీ చేసిన పెద్దపల్లి ఎంపీ

గోదావరిఖని , జనవరి 9(ప్రజాజ్యోతి)
గోదావరిఖని ప్రశాంత్ నగర్ లోని జ్యోతి బాపులే బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం హాస్టల్ లోని తరగతీ గదులు,వాష్ రూమ్స్,భోజన శాలను పరిశీలించారు. సిబ్బందికి తగిన సలహాలు,సూచనలు చేశారు. వాష్ రూమ్స్ నీటిగా లేకపోవడం తో స్కూల్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. చదువుతో పాటు భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నిజంగా దర్భంగా ఎంపీ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని,తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలనీ ఆకాంక్షించారు. ఇటీవల కాలంలో ఫుడ్ పాయిజన్ కేసులు పెరిగాయని,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్ కేసులు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. సందర్భంగా స్కూల్ యాజమాన్యం పలు సమస్యలు ఎంపి దృష్టికి తీసుకెళ్ళారు. ఎంపి ల్యాడ్స్ నుంచి తన వంతు సహాయ సహకారాలు అందించి సమస్యలు పరిష్కరిస్తామని



హామీ ఇచ్చారు.

# ఉద్యోగ,నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు కి కృషి

### కామారెడ్డి ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, జనవరి 09, (ప్రజాజ్యోతి)
ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని కరీంనగర్,ఆదిలాబాద్ నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డి వెల్లడించారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం పాల్గొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిభారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 300 మంది పట్టభద్రులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశాను ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాను. వారి బాధలు విన్నాను. వారి సమస్యలు అర్థం చేసుకునాన్నను. వారికి అండగా నిలిచాను. వారి సమస్యల పరిష్కారం కోసం ఒక విద్యా సంస్థల యజమానిగా కృషి చేశానని వెల్లడించారు. తాను గత 4నెలల నుండి ఎమ్మెల్సీ సెగ్మెంట్ పరిధిలో ఉన్నా 42 అసెంబ్లీ నియోజక వర్గాలు పర్యటించడం జరిగిందని . ఈ క్రమంలో వేలాదిమంది విద్యావంతులను, నిరుద్యోగ యువతను, వివిధ రంగాలలో పనిచేస్తున్నా ప్రైవెట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులను కలవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అనేక సమస్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. విద్యావంతుడైన తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ గా పోటీచేయడానికి మీ ముందుకు వస్తున్నానని ఎందుకంటే గత 34 సం"ల నుండి మీ అందరిలో ఒక్కడిగా ఉంటూ మీ అందరి ఆశీర్వాదంతో ప్రతి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని కోరుతున్నాను. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టుస్పష్టం చేశారు. చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించడం జరిగిందని వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ పట్టబద్రులకు ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు. యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు. ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో తో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,వారి స్థానికతను ఆధారంగా తీసుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డి.ఏల మంజూరికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.




## పార్టీ బలోపేతానికి పట్టుదలతో పని చేస్తా

### మరోసారి పట్టణ అధ్యక్షునిగా కూకట్ల నాగరాజు నియామకం

సుల్తానాబాద్ జనవరి 9 (ప్రజా జ్యోతి)



బిజెపి పార్టీ బలోపేతానికి పట్టుదలతో పని చేస్తానని బిజెపి పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అన్నారు గురువారం సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షునిగా మూడోసారి కూకట్ల నాగరాజును నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కూకట్ల నాగరాజు మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి నిరంతరం కష్టపడుతూ సమన్యంతో కలిసి పని చేస్తామని తెలియజేశారు రాబోయే మున్సిపల్ ఎన్నికల గెలుపు కొరకు కృషి చేస్తానని తెలిపారు నా నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిలారపు పర్వతాలు జిల్లా సభ్యత్వ ప్రభరి ఆర్ముల్లా పోశం అసెంబ్లీ సభ్యత్వ ప్రముఖ పోల్సాని సంపత్ రావు ఎర్రోళ్ల శ్రీకాంత్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

## సేయింట్ మేరీస్ పాఠశాలలో.. ఘనంగా సంక్రాంతి వేడుకలు

కొత్తగూడెం/జనవరి 9 , (ప్రజాజ్యోతి) :
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం కొత్తగూడెంలోని సేయింట్





మేరీస్ పాఠశాలలో విద్యార్థులకు ముందస్తు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం. సిస్టర్ రూబి మాట్లాడుతూ మత సామరాస్యాలకు అతీతంగా సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రతీ పండుగ ప్రాచుర్యాన్ని విద్యార్థుల్లో తెలియజేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సంక్రాంతి పర్వదినంలో ప్రతీ ఇళ్ల ముందు రంగు రంగుల ముచ్చటైన ముగ్గులను వేసి సంక్రాంతిని స్వాగతిస్తారని తెలిపారు. ముగ్గులలో గొబ్బెమ్మలు, గంగిరెద్దుల డు..డు.. బసవన్నలు ఆటలతో సంక్రాంతి శోభ సంతరించుకుంటుందనిన తెలిపారు. పాఠశాలలో అందమైన ముగ్గులు వేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా విస్తృత పర్యటన...

దమ్మపేట/ జనవరి09, (ప్రజాజ్యోతి):
బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ క్రమంలో అన్నప్రాసన ,ఓణీల వేడుకలలో పాల్గొని మెచ్చా చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు యార్లగడ్డ



శ్రీనివాసరావు తండ్రి,సోదరిల దశదిన కర్మలలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మొద్దులగూడెం పంచాయితీ పరిధిలోని పలువురిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి పై కుటుంబ సభ్యులను ఆరా తీశారు. ఈ కార్యక్రమం లో దమ్మపేట మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, పార్టీ మండల కార్యదర్శి దొడ్డా రమేష్, ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసుబాబు ,సీనియర్ నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, జలగం వాసు, మాజీ సర్పంచ్ లు రూప్ సింగ్ , ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రావూరి వీరయ్య , మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ఇల్లందు/ జనవరి 9, (ప్రజాజ్యోతి) :
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసీ ఆధ్వర్యంలో గురువారం జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్




అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీఓ నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని, ఈఎస్ఐ ను అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని కోరారు. గతంలో సమస్యల పరిష్కారం కోసం సింగరేణి యాజమాన్యం 2022లో నిరవధిక సమ్మె సమయంలో చేసుకున్న ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 6 నెలల నుండి ఈఎస్ఐకు చెల్లించవలసిన డబ్బులను తక్షణమే జమా చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని, సంక్రాంతి పండగ సమీపిస్తున్న నేపథ్యంలో తక్షణమే వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిఎం వీసం కృష్ణయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ అధ్యక్షులు జంగంపల్లి మోజెస్, నాయకులు ఎం. శ్రీనివాస్, పండు, లక్ష్మణ్, రాజలింగం, భావ్ సింగ్, తరుణ్, సురేష్, జగన్, ప్రణయ్,రాము, భువనేష్, సర్వయ్య, రవి, నీల ప్రసాద్, రాజ్ కుమార్, సుధీర్, గంగా, జమున, లీలావతి, కనకతార, ఎల్లమ్మ, సైదా తదితరులు పాల్గొన్నారు.

## టికెట్ లేకుంటే సినిమా హాల్ వద్దకు అనుమతి లేదు

### ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
గేమ్ ఛేంజర్' సినిమా రైపు (జనవరి 10) రిలీజ్‌కు అవుతున్న నేపథ్యంలో ఉదయం 4 గంటలకు సినిమా ఎక్స్‌ట్రా షో సంబంధించిన ఆన్‌లైన్ టిక్కెట్లు లేకుండా సినిమా ధియేటర్ల పరిసరాలలోకి ఎవరు కూడా రావద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఇటీవల హైదరాబాదు థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలలో భాగంగా టిక్కెట్లు లేని వారిని దియేటర్ల పరిసరాలకు అనుమతించడం లేదని, అదేవిధంగా దియేటర్ల వద్ద బాణసంచా కాల్చడం నిషేధమని తెలిపారు. శాంతియువ వాతావరణానికి ప్రజలు/సినీ అభిమానులు పోలీసులకు సహకరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.



## ధాన్యం బాపతు బోనస్ రూ. 3 కోట్లు రైతు ఖాతాల్లో జమ..సొసైటీ చైర్మన్ మండె

చుంచుపల్లి/జనవరి 9, ( ప్రజాజ్యోతి) :
స్థానిక హౌసింగ్ బోర్డు లోగల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.,కొత్తగూడెం(పిఏసిఎస్) కార్యలయంలో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ సందర్బంగా సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు గారు మాట్లడతూ, కొత్తగూడెం సొసైటి ద్వార నాలుగు మండలాలో 12 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార 1120 మంది రైతుల వద్ద నుండి 60,000 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం కొనుగోలు చేయటం జరిగినది, అట్టి ధాన్యం నకు సంబందించి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ 2320/ ల చోప్పున సుమారు 14 కొట్ల రూపాయలను రైతుల ఖాతలో జమచేయటం జరిగినది, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సన్నరకం ధాన్యం నకు ఇచ్చే బోనస్ క్వింటాకు రూ 500/- రూపాయల చోప్పున బోనస్ మొత్తం 3 కొట్ల రూపాయలను కూడా రైతుల ఖాతలో జమచేయటం జరినది అని, రైతులకు బోనస్ ఇస్తున్నందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క , తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు రైతుల తరుపున సొసైటి తరుపున ధన్యవాదములు తెలియజేసారు, అలాగే ఇటివల ప్రభుత్వం విడుదల చేసిన రుణ మాఫీ నిధులు కూడా సంఘ రైతుల ఖాతలో జమచేయటం జరిగినది అట్టి రైతులకు రుణాలు కూడా ఇవ్వటం జరుగుతుందని తెలియజేసారు, కొత్తగూడెం సంఘం ను పునర్విభజన చేయుటకు గాను కార్యవర్గం సభ్యులు



ఏకగ్రీవంగా తీర్మానము చేసినారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి డైరెక్టర్లు గుగులోతు చందర్, తిట్ల విజయకూమారి, పోటువెంకటేశ్వర రావు, గుగులోతు విజయ, కంటెం సత్యనారాయణ సంఘ సెక్రటరి పండ్ల సారయ్య పాల్గోన్నారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగళం

**రూ. 2వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్**

**ఔట్సోర్సింగ్ టీచర్కు జీతం చెల్లించే విషయంపై లంచం అడిగిన ప్రిన్సిపాల్**

**ఎవరైనా లంచం అడిగితే 1064కు సమాచారం ఇవ్వాలి - ఎసిబి డిఎస్పి వై. రమేష్**

ఇల్లందు/ జనవరి 9, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం ద్వారా వచ్చే వేతనాలు సరిపోక కొందరు ప్రభుత్వ ఉద్యోగులు లంచాలకు అలవాటు పడుతున్నారు. ఏసిబి అధికారులు వల పన్ని




పట్టుకున్న కానీ ఎదో ఒక దగ్గర అవినీతి అధికారుల లంచాలకు మాత్రం కళ్లెం పడడం లేదనేది వాస్తవం. ఇదే కోవలో ఇల్లందు మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భీమనపల్లి కృష్ణ, అటెండర్ కిచ్చెల్లి రామకృష్ణ లు లంచం తీసుకుంటుండగా గురువారం అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందు మైనార్టీ గురుకుల పాఠశాలలో అవుట్సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న టీచర్ వేతనం చేసేందుకు ప్రిన్సిపాల్ భీమనపల్లి కృష్ణ రూ. 10 వేలను డిమాండ్ చేశారని తెలిపారు. ఆ అవుట్ సోర్సింగ్ టీచర్ అభ్యర్థన మేరకు రూ. 2వేలు తీసుకునేందుకు అంగీకరించారని పేర్కొన్నారు. గురువారం ఉదయం మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ను కలిసి డబ్బులు ఇస్తానని తెలపడంతో, సదరు ప్రిన్సిపాల్ అటెండర్ రామకృష్ణకు ఇవ్వమని సూచించారన్నారు. అటెండర్ రామకృష్ణ తీసుకున్న రూ. 2 వేల లంచాన్ని ప్రిన్సిపాల్ భీమనపల్లి కృష్ణకు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని తెలిపారు. మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భీమనపల్లి కృష్ణ, అటెండర్ కిచ్చెల్లి రామకృష్ణపై కేసు నమోదు చేసి ఏసిబి కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచాలు డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన అటవీశాఖ అధికారులు

టేకులపల్లి/ జనవరి 09, (ప్రజాజ్యోతి) :
నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య స్వగృహం లో గురువారం అటవీ శాఖ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అటవీ శాఖ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధే నా ధ్యేయం ఎంఎల్ఏ మట్టా

సత్తుపల్లి జనవరి9 ప్రజా జ్యోతి .
ప్రజల అభివృద్ధే నా ధ్యేయం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా






రాగమయి దయానంద్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ సలీమా ఖాతూన్ తో కలిసి, సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్ వో వాటర్ ప్లాంట్ ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సంక్షేమమే,నా ధ్యేయమని ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచినీరు అవసరమని, నీటి వలన అనేక వ్యాధులు వస్తాయని, మనం పరిశుభ్రమైన నీటిని సేవించితే 90% రోగాలు దరి చేరవని ఆమె తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా రూ 9లక్షలు రూపాయలతో ఏర్పాటుచేసిన ఈ ఆర్ ఓ ప్లాంట్,ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,మట్టా చెన్నారావు,కమల్ పాషా, మానుకోట ప్రసాద్,గద్ర విజయసారధి రెడ్డి,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,రఫీ వంగరి రాకేష్, గఫార్,గాదె నాగు,నాగేంద్ర చారి,అప్పా చారి,కొమ్ము లక్ష్మి,రాజు ప్రసాదు,వేల్పుల ప్రసాదు, నాగరాజు,కామశాస్త్రి కాంగ్రెస్ నాయకులు, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నాం

**దొంగతనాలు నియంత్రణకు పటిష్టమైన రక్షణ చర్యలు**

**సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు. ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకుని వెళ్లాలని లేదా.. బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోలింగ్ ,బీట్ గస్తీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట కాలనీలతో పాటు కమిషనరేట్ పరిధిలోని బస్టాండ్, ఆటో అడ్డా, రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని




తెలిపారు. పోలీసుల సూచనలు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు. బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు. ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు పెట్టాలి. స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్‌ను తమ ఫోన్లలో ఉంచుకోవడం మంచిది చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి. ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## కార్పోరేషన్ బాటపట్టారు.. క్రమబద్ధీకరణ పట్టాలు మరిచారు..

### జిల్లా రెవిన్యూ మంత్రి దృష్టి సారించరూ.. ఎదురు చూస్తున్న పట్టణ ప్రజానికం..

కొత్తగూడెం / జనవరి9, ( ప్రజాజ్యోతి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆవిర్భవించిన తర్వాత కార్పోరేషన్ దిశగా అడుగు ముందుకు వేసింది. ఇదంతా అందరికి సంబురంగా ఉన్నప్పటికీ కొన్నేళ్ల తరబడి ఎదురు చూస్తున్న పట్టణ ప్రజానికం తన



సొంత ఇంటిపై యాజమాన్యంపు హక్కు కల్పించేందుకు ప్రభుత్వం మంజూరు చేయాల్సిన క్రమబద్దీకరణఫ పట్టాల కోసం నీరక్షణ తప్పడం లేదు. ప్రభుత్వాలు మారినప్పటికీ పట్టణ ప్రజల కోసం అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. క్రమబద్దీకరణ పట్టాల కోసం తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత జీవో నెం. 76 ద్వారా పట్టాలు మంజూరు చేసేందుకు గతంలో దరఖాస్తులు ఆహ్వానించారు. పట్టణ ప్రజలు ఇబ్బడి ముబ్బడిగా పట్టాలు పొందెంకు 2023లో సుమారు 2300 మంది లబ్ధి దారులు చేసుకున్న ధరకాస్తులకు నేటి వరకు కార్యాచరణ దాల్చలేదు. ప్రభుత్వం వారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక భద్రాద్రి జిల్లాలో రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి దృష్టి సారించి క్రమబద్దీకరణ పట్టాలు మంజూరు చేస్తారని పట్టణ ప్రజలు ఆశ పడుతున్నారు. కొత్తగూడెం పట్టణం వంద సంవత్సరాలు లీజ్ అగ్రిమెంట్తో 1985 సింగరేణి సంస్థ లీజు ముగిసింది. ఆ తరువాత సర్వే నెంబర్ 141,42,43 సుమారు 400 ఎకరాల భూమి కొత్తగూడెం మునిసిపాలిటీకి అప్పగించింది. దీంతో కొత్తగూడెం పట్టణంలో గత వంద సంవత్సరాల నుంచి వ్యాపారస్తులు పట్టణ అభి వృద్ధి కోసం ఇళ్ల స్థలాలు సింగరేణి సంస్థకు సబ్ లీజుకు ఇచ్చింది. ఉదా: కొత్తగూడెం రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, పెట్రోల్ బంక్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ తదితర వాటికి క్రయ విక్రయాలకు నోచుకున్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి కొన్ని కోట్ల రూపాయలు లాభం చేకూరింది. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ 2005 సంవత్సరంలో అప్పటి రెవిన్యూ శాఖ జీవో నెం. 73 ఏర్పాటు చేసి ప్రజల ఆస్తులను అన్యాక్రాంతంగా ఉన్నట్టు పేర్కొని వాటికి పట్టా ప్రక్రియను ఏర్పాటు చేసింది. దీనివల్ల చాలామంది ప్రజలు అవగాహన లేక కొంతమంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. తదుపరి కాల క్రమేన రిజిస్ట్రేషన్లు, క్రయ విక్రయాలు జరపలేదు. కేవలం పట్టా కలిగగిన వ్యక్తుల ఆస్తులు మాత్రమే క్రయ విక్రయాలకు నోచుకుని బ్యాంకులో తాకట్టు రూపాన రుణాలు పొందడం ప్రక్రియ జరిగింది. 2005 జీవో రాక ముందు పట్టణంనలో వ్యాపారస్తులు ఇళ్ల కొనుగోళ్ల ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో బ్యాంకు రుణాలు పొందారు. దీనివల్ల రాజకీయ ఒత్తిడిలు , లావాదేవిలు సంబంధించి తదుపరి మరికొన్ని జీవోల ద్వారా దరఖాస్తు చేసుకునేవారికి అనేక ఇబ్బందులు చూపించి జాప్యం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలో వచ్చినంకా తిరిగి జీవో నెంబర్ 76 తెరపైకి వచ్చింది. ఆ జీవోను సాధించడంలో కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఎంతో ఉందని చెప్పవచ్చు. అప్పట్లోనే ఆ జీవో ప్రకారం తిరిగి క్రమబద్దీకరణ పట్టాల కోసం రెండో విడతగా దరఖాస్తులను స్వీకరించారు. 2023వ సంవత్సరంలో 2300 మందికి సర్వే చేసిన దరఖాస్తులు, సంబంధిత అధికారులు, 2024లో ఎన్నికల కోడ్ రాక ముందే అటు దరఖాస్తును పూర్తిగా సర్వే చేపించి సిసి ఎల్ హైదరాబాద్ వారికి కంప్యూటరైజడ్ చేసి సమర్పించారు. 2 నెలల తరువాత ఎన్నికల కోడ్ అమలు అయిన తరువాత దరఖాస్తు దారులందరికీ ఇప్పటి వరకు కూడా పట్టాలు అందించలేదు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ సమాచారం అంతా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని జిల్లా కలెక్టర్ దృష్టికి పలు మార్లు తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఇప్పటి వరకు కూడా క్రమబద్దీకరణ పట్టాలు ప్రభుత్వం వద్దనే మూలుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నప్పటికీ భద్రాద్రి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికి కొత్తగూడెం పట్టణ



క్రమబద్దీకరణ పట్టాలు మంజూరు కాకపోవడం ఎంతో బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టాలు మంజూరు కాకపోతే ప్రజలు ఆర్థికంగా అవసరాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆస్తులు ఉన్నప్పటకీ అనుభవించలేక పోతున్నామని వాపోతున్నారు. పట్టాలు కూడా మంజూరైతే కొత్తగూడెం పట్టణం మరింత అభివ్%-%ద్ధి మరింత వేగవంతం అవుతుందని, ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ల ద్వారా కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అభిప్రాయపడుతున్నారు.

**అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని ఉన్నట్లు ఉంది...**
**వందనపు సూర్య ప్రకాష్ రావు సీనియర్ సిటీజన్**

కొత్తగూడెం పట్టణానికి పెండింగ్లో ఉన్న 2300 దరఖాస్తులు క్రమబద్దీకరణ పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందో అర్థం కావడం లేదని పూర్తి స్థాయిలో సర్వే జరిపి సిసిఎల్ హైదరాబాద్ లో మంజూరుకు సిద్ధంగా ఉన్న క్రమబద్దీకరణ పట్టాలపై సంబంధిత అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వెనుక జాప్యం జరుగుతుందని, కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నప్పటికీ అమ్మలేము.. కొనలేము అన్న పరిస్థితి ఉందని , అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా మారిందని సీనియర్ సిటీజన్ వందనపు సూర్య ప్రకాష్ రావు పేర్కొన్నారు.

## గర్రెపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు

సుల్తానాబాద్ జనవరి 9 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు విద్యార్థులతో ముగ్గుల పోటీలు



నిర్వహించి పిల్లలతో గాలిపటాలు ఎగురవేసి సంబరాలు జరిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుగ్యాల శ్రీనివాసరావు జనగామ వాణి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అరుణ అంగన్వాడీ టీచర్ దేవరాజు స్వర్ణలత విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతలో భాగంగానే రక్తదాన శిబిరం ఏర్పాటు

### – డైరెక్టర్ డాక్టర్ తేజస్విని కుష్నూర్

ఖైరతాబాద్, జనవరి9(ప్రజాజ్యోతి) :
ఫెర్నాండెజ్ హాస్పిటల్ 14వ వార్షికోత్సవం సందర్భంగానే కాకుండా సామాజిక బాధ్యతలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ అడ్మినిస్ట్రేషన్, ఆపరేషన్స్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ తేజస్విని కుష్నూర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫెర్నాండెజ్ హాస్పిటల్ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ (టిఎస్టిఎస్)సహకారంతో జనవరి 8న




సాటి మనుషుల ప్రాణాలను నిలిపే రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించామని, ఈ రక్తదానంతో అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడటం, అవసరమైన రోగులకు ముఖ్యంగా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధితో పోరాడుతున్న వారికి తగినంత రక్త సరఫరాను అందించడం, రక్త నిల్వలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా నిర్వహించామని తెలిపారు. సామాజిక బాధ్యతగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి అద్భుతంగా స్పందన లభించిందని, 100 మందికి పైగా రక్త దాతలు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫెర్నాండెజ్ ఫౌండేషన్ సిబ్బంది,టిఎస్టిఎస్ సభ్యులు, రోగుల కుటుంబ సభ్యుల తదితరులు పాల్గొని ఒక సమాజాహిత కార్యక్రమంలో సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచారని అభినందించారు. రక్త దాతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ.. రక్త దానం చేసిన ప్రతి యూనిట్ రక్తం అవసరంలో ఉన్న రోగులకు ప్రాణాధారంగా నిలుస్తుందని, ఈ అఖండ స్పందన సేవాభావంతో నిలిచిన మా ఆసుపత్రి పునాదులకి మించి ఆరోగ్య సంరక్షణకు మద్దతు ఇవ్వడంలో స్పూర్తిగా నిలుస్తుందని, ఈ విజయం మా నిరంతర కృషి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. అనంతరం తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ అలీమ్ బేగ్ ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వెల్లడిస్తూ.. దీర్ఘకాలిక రక్త రుగ్మతలు ఉన్నవారికి నిరంతర రక్తమార్పిడి అవసరమని, ఇలాంటి గొప్ప కార్యక్రమంలో ఫెర్నాండెజ్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం కావడం మాకు గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు.

### ఫార్ములా ఈ- కారు రేసు ఒక్క రూపాయి అవినీతి జరగలేదు

## రేవంత్‌రెడ్డి హామీలపై నిరంతరం నిలదీస్తాం : కేటీఆర్

హైదరాబాద్, జనవరి 9 (ప్రజాజ్యోతి): ఫార్ములా–ఈ కారు రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. మాజీ ఏఏజీ, న్యాయవాది రామచంద్రరావుతో కలిసి కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు వెళ్లారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో లీగల్ టీమ్‌తో చర్చించారు. అందేవిధంగా ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. కాగా, కేటీఆర్ ఏసీబీ విచారణకు వెళ్తుండటంతో పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ బిడ్డగా, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఒక కార్యకర్తగా, కేసీఆర్ సైనికుడిగా స్వచ్ఛమైన మనసుతో, నిర్మలమైన హృదయంతో మరోసారి చెబుతున్నా.. తెలంగాణ ప్రతిష్ట పెంచడానికి, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను




అంతర్జాతీయం చేయడానికి, హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలపడానికి రాష్ట్ర మంత్రిగా ఎన్నో ప్రయత్నాలు చేశానన్నారు. అవి ఫలించి హైదరాబాద్, తెలంగాణ భారత దేశంలోనే ఒక ప్రధానమైన నగరంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే స్థాయికి తీసుకొచ్చేలా పనిచేశాం. తొమ్మిదిన్నర పదేండ్ల తమ ప్రభుత్వంలో మా బావమర్దులకు రూ.11 వందల 37 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చే దౌర్భాగ్యపు పని చేయలేదని తెలిపారు. మంత్రిగా నేను మంత్రిమండలిలో కూర్చుని నా కొడుకు కంపెనీలకు కాంట్రాక్టులు ఇచుకోలేదని పేర్కొన్నారు. కాంట్రాక్టులు ఇచ్చి ప్రతిఫలంగా ల్యాండ్‌క్రూజర్ కొనుక్కోలేదు. ఆ పనులు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు చేశారన్నారు. ఆ చావు తెలివితేటలు, అవినీతి తెలివితేటలు వాళ్లకే ఉన్నాయని పేర్కొన్నారు. నేను రూ.55 లక్షతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి పోయి దొరికిపోయిన దొంగను కూడా కాదని తెలిపారు. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డఅని తేల్చిచెప్పారు. ఏ పనిచేసినా తెలంగాణ కోసం, హైదరాబాద్ ప్రతిష్టను పెంచడానికి చేశానని తెలిపారు. అరపైసా అవినీతి చేయలేదని, చేయబోను అని అన్నారు. కొంత మంది అర్థమై కానివాళ్లు, తెలిసీ తెలియని వాళ్లు, ఏదో కొంత బురదజల్లి తాత్కాలికంగా మీడియా మేనేజ్‌మెంట్ ద్వారా రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకునే కాంగ్రెస్ వాళ్లకు చెప్పేదొకటే.. నిజం నిలకడమీద తెలుస్తుందన్నారు. మీరు ఇవ్వాళ జల్లే బురద నన్నుగానీ, మా పార్టీని కానీ ఎట్టి పరిస్థితుల్లో మాధృష్టిని మరల్చలేదన్నారు. మేము మాట్లాడుతూనే ఉంటాం. కొట్లాడుతూనే ఉంటాం. గత ఏడాది కాలంగా విద్యుత్ చార్జీలు పెంచొద్దని కొట్లాడింది బీఆర్ఎస్. లగచర్లలో రైతులను జైల్లో పెడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే అడుగడుగునా నిలదీసింది కేసీఆర్ బృందం. మా దృష్టిని మేం మరల్చం. నామీద కేసుపెట్టి నన్నేదో చేసి దానివల్ల మా పార్టీ క్యాడర్‌ను, నాయకత్వాన్ని నువ్వు దారి మళ్లింపు, దృష్టి మళ్లింపు దిశగా ప్రయత్నం చేస్తానని అనుకుంటున్నవ్ రేవంత్ రెడ్డి. అది నీవల్ల కాదు. ముమ్మాటికీ నువ్విచ్చిన 420 హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. ఇదే కాదు ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం. న్యాయస్థానాలపై, ఈ దేశంలోని చట్టాల మీద, భారత రాజ్యాంగంపై మాకు సంపూర్ణ గౌరవం, విశ్వాసం ఉన్నది. నువ్వు ఏ ప్రశ్నలన్నా అడుగు సమాధానం మావద్ద ఉంది. ఎందుకంటే మేం నిజాయితీగా ఉన్నాం. నీలాగా లుచ్చా పనులు చేయలేదు, తుచ్ఛపు పనులు చేయలేదు. చేయబోము. నికార్సయిన తెలంగాణ బిడ్డగా.. కేసీఆర్ రక్తం పంచుకుని పుట్టిన కొడుకుగా చెబుతున్నా.. తెలంగాణ కోసం అవసరమైతే చస్తాను తప్ప ఇలాంటి లుచ్చాల ముందు తల వంచను. తప్పకుండా కొట్లాడుతూనే ఉంటా. పోరాడుతూనే ఉండా. తెలంగాణ జయించేదాకా, కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణ బయటకు వచ్చేదాకా కొట్లాడుతూనే ఉంటా'నని కేటీఆర్ స్పష్టం చేశారు.

# వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

## అవగాహన ర్యాలీలో జిల్లా జడ్జి, కలెక్టర్

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:
నిజామాబాద్, జనవరి 9 : ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో








ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా జడ్జి, కలెక్టర్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రతీ యేటా దేశంలో 1.5 లక్షల వరకు ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, పలువురికి మాణిక్ బండార్ పాఠశాల సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా హెల్మెట్ లు అందజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందిస్తూ ముఖ్య అతిథులచే పుష్పగుచ్చాలు బహూకరించారు. అదేవిధంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రాణాంతకంగా పరిణమిస్తున్న చైనా మాంజాను వినియోగించ కూడదని, దీనిని నిషేధించడం జరిగిందని తెలిపారు. చైనా మాంజా నిషేధం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ముద్రించిన గోడ ప్రతులను జిల్లా జడ్జి, కలెక్టర్ ఆవిష్కరించారు.

కార్యక్రమంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.గోపికృష్ణ, అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఖుష్బూ ఉపాధ్యాయ్, పి.శ్రీనివాస్ రావు, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమినర్ దుర్గాప్రమీల, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

### తొలి ఏడాది 11 వేలకు పైగా ఉపాధ్యాయుల భర్తీ

### ఖమ్మం 7వ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లాలోని డైట్ కళాశాల ద్వారా నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేసి సమాజానికి అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఏడవ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి స్థానిక సంస్థల






అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 70 సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యను అభివృద్ధి చేయలేక పోయామని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని, దీనివల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని మంత్రి తెలిపారు. జీవితంలో ఎదిగి ఒక స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి ఏదో ఒక దశలో ఒక ఉపాధ్యాయుడు మార్గం చూపే ఉంటారని మంత్రి అన్నారు. మనం ప్రస్తుతం మంత్రులుగా, ఉన్నతాధికారులుగా ఉండటానికి మన గురువులు మూలమని అన్నారు. ప్రస్తుత డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప టీచర్లుగా తయారు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. నైపుణ్యత ఉన్న ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల విద్యా ప్రాముఖ్యత, ప్రమాణాలు తగ్గుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో పిల్లలకు పూర్తి పరిజ్ఞానంతో సంపూర్ణ విద్య అందించేలా డైట్ కళాశాల నుంచి ఉపాధ్యాయులు బయటకు రావాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశామని, ప్రతి సంవత్సరం ఖాళీ అవుతున్న టీచర్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తామని అన్నారు. డైట్ కళాశాల కాంపౌండ్ గ్రీనరీ తో పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా తయారు చేయాలని అన్నారు. డైట్ కళాశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని విద్యార్థుల సహకారంతో గ్రీనరీ పెంచాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ప్రజల శ్రేయస్సు కొరకు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,ప్రస్తుత యువతలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి వ్యక్తం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, ఖమ్మం డైట్ కళాశాల నుంచి అద్భుతమైన ఉపాధ్యాయులు తయారు అయ్యారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిని ప్రోత్సహించాలంటే నాణ్యమైన ఉపాధ్యాయులను తయారు చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందులో భాగంగా డైట్ కళాశాల పరిపాలన భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా మంచి పరిణామం అని అన్నారు. ఖమ్మం డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అనేక వసతులు ఉంటాయని, వీటిని ఉపయోగించుకోవాలని, డైట్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని, ఇక్కడ మౌళిక వసతులను వీలైనంత త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, డైట్ కళాశాల నుంచి సమాజానికి నాణ్యమైన ఉపాధ్యాయులు బయటికి రావాలని, భవిష్యత్తు తరాల పిల్లలను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్యనారాయణ, డి.ఈ.ఓ. సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి వద్ద కంట్రాక్టర్ల

# మెరుపు ధర్నా

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కాంట్రాక్టర్లు.. ప్రభుత్వానికి




వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడాదిగా బిల్లులు చెల్లించడం లేదని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఇంతలోనే ఉన్నట్టుండి ఇద్దరు కాంట్రాక్టర్లు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. తోటి కాంట్రాక్టర్లు వారిని అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లను లాగేసుకున్నారు. అప్రమత్తమైన జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లను చర్చలకు పిలిచారు. పెండింగ్ బిల్లులపై కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఈనెలలోగా పౌర స్మృతి బిల్లును పాస్ చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఉమ్మడి పౌర స్మృతి బిల్లును పాస్ చేసింది. ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం వెంటనే దక్కింది. ఆ తర్వాత మార్చి 12, 2024లో నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని రూపొందించారు. జనవరి 2025 నుంచి ఆ చట్టాన్ని పూర్తిగా అమలు చేయనున్నట్లు చెప్పారు. యూసీసీ అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ డెవలప్ చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం ధామి గతంలో తెలిపారు.



# నాగపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

## బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్

బోథ్, జనవరి 9 (ప్రజా జ్యోతి)
బోథ్ మండలంలోని నాగపూర్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్





పర్యటించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులు కేటాయించిందని అన్నారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు త్వరలోనే గ్రామంలో సిసి రోడ్లు, మురుగునీటి నిర్వహణకు డ్రైనేజీలు నీటి వసతి కోసం బోరుబావుల నిర్మాణానికి కృషి చేస్తానని, ముఖ్యంగా హనుమాన్ మందిరం, జగదాంబ దేవి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతే కాకుండా జిల్లా ఇన్చార్జ్ మంత్రి దృష్టికి గతంలో సమస్య తీసుకు వెళ్ళగానే నూతన గ్రామ పంచాయతీకి అనుమతులు ఇచ్చిందని, త్వరలోనే గ్రామానికి సంబంధించి రోడ్డుకు బీటీవేయిస్తామని, గ్రామంలో ఉన్న పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు పెంచే విధంగా ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాభ్యాసం చేయించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశీరాం, మాజీ ఉపసర్పంచ్ బలిరాం, రాజేష్, గ్రామ పటేల్, నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967